స్థాపకులు: నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపాదకులు: నెల్లూరు శ్రీరామమూర్తి

జమీన్ రైతు

సంపుటి:75 సంచిక:39 17.9.2004 శుక్రవారం 12పేజీలు విడిప్రతి : రూ.3.00

డి.ఆర్.ఉత్తమలో విందుల పసందు

- బర్త్‌డే పార్టీలు, ఎంగేజ్‌మెంటు ఫంక్షన్లు, వివాహాలు తదితర శుభకార్యాలకు, కార్పొరేట్ మీటింగులు, సెమినార్లు, గెట్ టుగేదర్లు మరియు కాన్ఫరెన్స్‌లకు అత్యాధునిక వసతులతో, అన్ని హంగులతో బేంక్వెట్ హాల్స్ (అన్ని రకముల ఎల్‌క్ట్రానిక్ - సౌండ్, మ్యూజిక్, వీడియో పరికరములతో సహా)
- ప్రతి రోజూ వివిధ రకాల వెజ్ & నాన్‌వెజ్ స్పెషల్ బఫే లంచ్ రూ. 160/-లకే

మరిన్ని వసతులతో మీకు స్వాగతం పలికే

మీ డి.ఆర్.ఉత్తమ ★★★ హోటల్

DR UTTHAMA HOTEL

23/976, Dhandayudha Puram, Nellore - 3. Phones : 2317777 - 10 Lines

సిద్దిపేటలో టిఆర్ఎస్‌కు రాజకీయ సమాధి?

రాష్ట్ర రాజకీయాలలో తెలంగాణా రాష్ట్ర సమితి చరిత్రకు చరమాంకం దగ్గర పడిందా? గత రెండు వారాలుగా జరుగుతున్న పరిణామాలు గమనిస్తే ఇది సందేహించవలసిన ప్రశ్నే అన్పిస్తున్నది. మొన్నటి ఎన్నికలను, ఆ తర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఏర్పాటును టిఆర్ఎస్ ఎంతగా ప్రభావితం చేసిందీ అందరికీ తెలిసిన సంగతే. తెలుగుదేశం పార్టీలో అనామకంగా, మంత్రిత్వానికి కూడా నోచుకోకుండా, అజ్ఞాతవాస శిక్షకు గురైన కె.చంద్రశేఖరరావు ఇటు హైదరాబాద్‌లో, అటు ఢిల్లీలో కూడా పెను రాజకీయ సంచలనాలకు కారణభూతుడైనాడు. అదృష్టం అట్లా కలిసి వచ్చింది ఆయనకు. టిఆర్ఎస్ పార్టీ పెట్టిన మహూర్త బలం అన్నా తప్పుకాదు. ఎన్నికలలో ఐదు ఎమ్పి స్థానాలు, 26 అసెంబ్లీ సీట్లు అయాచితంగా వచ్చాయి ఆయనకు. కొందరు కాంగ్రెస్ నేతల స్వార్థం ఫలితం అది. స్వతంత్రంగా గెలవగలమన్న నమ్మకం ఏకోశానా లేని కేంద్ర, రాష్ట్ర స్థాయి కాంగ్రెస్ నేతలు కొందరు తమ స్వార్థం కోసం టిఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకోవడమే కాకుండా; వారి అర్హతకు మించిన స్థానాలు కేటాయించారు. ఎన్నికల తర్వాత కూడా ఢిల్లీ పెద్దలకు వాస్తవ పరిస్థితి వివరించలేని రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వ అసమర్థతను కెసిఆర్ చాలా బాగా వాడుకున్నారు. రాష్ట్రంలో తాను, తన పార్టీ లేకుంటే కాంగ్రెస్ గెలిచేది కాదని సోనియాగాంధీని సమీపించగలిగాడాయన. పైపెచ్చు తాను పెద్ద త్యాగపురుషుడినని కూడా భ్రమింప చేశాడు. దాని ఫలితమే ఆయనకు ఢిల్లీలో రెండు, హైదరాబాద్‌లో ఆరు మంత్రి పదవులు. టిఆర్ఎస్ వంటి పార్టీకి, చంద్రశేఖరరావు వంటి నేతకు అది చాలా పెద్ద విజయం క్రింద లెక్క.

దాన్ని తమ రాజకీయ స్థిరత్వానికి వాడుకుని చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే అవకాశాన్ని చేజేతులా పాడుచేసుకున్నాడు చంద్రశేఖరరావు. నోటి దురుసుతనం ఆపుకోలేని బలహీనతే ఆయన్ను ఆ స్థితికి దిగజార్చింది. తెలంగాణా ఇవ్వకుంటే సోనియా గాంధీని బజారుకు ఈడుస్తానని ఆయన చేసిన ప్రకటన ఇటు టిఆర్ఎస్‌లో, అటు కాంగ్రెస్‌లో కూడా ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. అంతకు ముందే మరొక టిఆర్ఎస్ కేంద్రమంత్రి నరేంద్ర - ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డిని మతిలేని వాడని వ్యాఖ్యానించి పెద్ద రగడ సృష్టించిన వారం రోజులలోనే కెసిఆర్ ఈ వివాదం రేకెత్తించారు. తాను అన్నది ఎంత తప్పు మాటో ఆ తర్వాత అర్థం చేసుకున్న కెసిఆర్ ఢిల్లీకి వెళ్లి ఎన్ని క్షమాపణలు చెప్పినా - రాష్ట్ర కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులలో మాత్రం ఆయన పట్ల కోపం ఉపశమించడం లేదు. టిఆర్ఎస్‌కు, కాంగ్రెస్‌కు మధ్య ఒక పెద్ద అగాధాన్ని సృష్టించాయి ఈ పరిణామాలు.

ఈ నేపథ్యంలో సిద్దిపేట ఉప ఎన్నిక జరగనున్నది. తెలుగుదేశంలో ఒక సాధారణ జిల్లా నాయకుడిగా వుండిన కెసిఆర్‌కు రాష్ట్ర స్థాయి నాయకత్వ స్థాయి సంతరించి పెట్టిన నియోజకవర్గం సిద్దిపేట. చంద్రబాబుతో పేచీ రాగానే శాసన సభ్యత్వానికి రాజీనామా చేసి, స్వతంత్రుడిగా 45వేల ఓట్ల మెజారిటీతో గెల్చాడిక్కడ. మొన్నటి ఎన్నికలలో కూడా ఆయన ఇదే స్థానం నుంచి గెలిచాడు. అయితే ఢిల్లీ రాజకీయ ప్రభావం కోసం ఎమ్పీ పదవి నిలుపుకుని, ఎమ్మెల్యేకి రాజీనామా చేయడంతో ఉప ఎన్నిక అవసరం పడింది. ఈ స్థానం నుంచి తన మేనల్లుడు హరీశ్వర్‌ను నిలబెట్టి గెలిపించాలన్నది ఆయన ప్రయత్నం. సిద్దిపేటలో తనకు ఎదురు లేదు అనే ధైర్యంతో హరీశ్వర్‌ను రాష్ట్ర మంత్రిగా చేశాడు.

కానీ ఆ నమ్మకం వమ్ము అయ్యే సూచనలు ప్రబలంగా కన్పిస్తున్నాయి ఇప్పుడు. మొన్నటి ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఇక్కడ నిలబెట్టిన అభ్యర్థి రాజకీయంగా పెద్ద పేరున్న వాడు కాదు. ఈసారి మాత్రం ఆ జిల్లాలో చెప్పుకోదగిన పలుకుబడి కల్గిన మాజీ మంత్రి ముత్యంరెడ్డిని నిలబెడుతున్నాడు చంద్రబాబు. మొన్నటి ఎన్నికలలో సిద్దిపేటకు ప్రక్కనే వున్న దొమ్మాట నియోజకవర్గంలో చాలా తక్కువ తేడాతో ఓడిపోయాడాయన. సిద్దిపేటలో ఆయనకు స్వంత అనుచరగణం వుంది. తెలంగాణా కాంగ్రెస్ వాదులలో టిఆర్ఎస్ పట్ల వున్న వ్యతిరేకతను తనకు అనుకూలంగా మలుచుకోవడానికి చంద్రబాబు చాకచక్యంగా వ్యూహం రచిస్తున్నాడు. మెదక్ స్థానంలో జనతాపార్టీ అభ్యర్థిగా గెలిచిన శశిధర్‌రెడ్డి టిఆర్ఎస్ ఓటమికి శపథం పన్ని వున్నాడు. మొన్నటి ఎన్నికలలో మెదక్ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయడానికి శశిధర్‌రెడ్డి అన్ని ఏర్పాట్లు చేసుకున్నాడు. అయితే కెసిఆర్ పట్టుపట్టి ఈ స్థానాన్ని తమ పార్టీ కోటాలోకి తెచ్చుకుని, శశిధర్ అవకాశాలకు అడ్డం కొట్టాడు. దానితో విధిలేక జనతా పార్టీ టిక్కెట్టు మీద పోటీ చేసి గెలవవలసి వచ్చింది. ఆ కక్ష శశిధర్‌లో బలంగా వుంది. ఎట్లైనా కెసిఆర్‌కు బుద్ధి చెప్పాలన్నది ఆయన పంతం. తెలంగాణా కాంగ్రెస్ నాయకులు చిన్నారెడ్డి, జీవన్‌రెడ్డి, కోదండరెడ్డి, కేశవరావు వంటి వారికి కూడా టిఆర్ఎస్‌ను నిలువరించాలన్న కోరిక ప్రబలంగా వుంది.

ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డికి కూడా సిద్దిపేటలో టిఆర్ఎస్ ఓటమిపై ఆశ వుంది. తనను, తన ప్రభుత్వాన్ని ఇటు ప్రజలలో, అటు ఢిల్లీలో కూడా చులకన చేసిన కెసిఆర్‌కు బుద్ధి చెప్పాలంటే ఇదే మంచి అవకాశం అన్నది ఆయన అభిప్రాయం. సిద్దిపేట ఉప ఎన్నికలో ప్రచారానికి వెళ్లే వుద్దేశంలో కూడా లేరాయన. ఇదే అభిప్రాయం కాంగ్రెస్ కార్యకర్తలలో కూడా వుంది.

టిఆర్ఎస్ తమ మిత్రపక్షం అన్న భావన కార్యకర్తలలో ఎంతమాత్రం లేదు. సిపిఎం పార్టీ కూడా కెసిఆర్ పట్ల గుర్రుగా వుంది. సిద్దిపేటలో వారికి పెద్దగా బలం లేనప్పటికీ - వున్న కొద్దిపాటి ఓట్లను కెసిఆర్ అభ్యర్థికి వేసే అవకాశం మాత్రం లేదు.

తెలుగుదేశం పట్ల ప్రజలలో విపరీతమైన వ్యతిరేకత; కాంగ్రెస్ అనుకూలమైన గాలి; తనే అభ్యర్థి కావడం వంటి

తరువాయి 6వ పేజీలో

దిన దిన గండం...

టిఆర్ఎస్ రాష్ట్ర మంత్రుల పరిస్థితి చాలా దీనంగా, దయనీయంగా వుంది. వైఎస్ మంత్రివర్గంలో ఆరుగురున్నారు ఆ పార్టీ వారు. వారికి మంత్రిత్వాలు ఇవ్వడమే ఎవరికీ ఇష్టం లేదు. ఇచ్చినప్పటి నుంచీ తెలంగాణా కాంగ్రెస్ వాదులు పెట్టని శాపనార్థం లేదు. అన్నీ భరించి, ఎగిసితంతే చూరుపట్టుకుని వేలాడే చుట్టం వలె మంత్రిత్వ మాధుర్యం అనుభవిస్తుండిన వారికి ఇప్పుడు పెద్ద కష్టం వచ్చి పడింది. తమ పార్టీ నేతలు నరేంద్ర, కెసిఆర్‌లు నోటి దుడుకుతనంతో వైఎస్‌ను, సోనియాను తూలనాడినప్పటి నుంచి దిన దిన గండం నూరేళ్లాయుష్షు అన్నట్లు తయారైంది వీరి దుర్గతి. ఏ మాత్రం సందు దొరికినా వీరిని పీకి పారేయడానికి సిద్ధంగా వున్నాడు ముఖ్యమంత్రి. తెలంగాణా కాంగ్రెస్‌వర్గాలు ఆయనపై ఒత్తిడి తెస్తున్నాయి కూడా. ఇది గ్రహించి అధికారులు వారిని పట్టించుకోవడం మానివేశారు. టిఆర్ఎస్ మంత్రులకు ఫైళ్లు పంపడానికి ఏ శాఖ కార్యదర్శి కూడా ఇష్టపడడం లేదు. వారి నుంచి ఫోన్ వస్తే లేడని చెప్పించేస్తున్నారు కొందరు. అంతకంటే అవమానకరమైన విషయం - ఆయా మంత్రుల పిఎస్‌లు, పిఎలు, చివరకు అటెండర్లు కూడా ఎప్పుడు ఇళ్లకు వెళ్తారో తెలియని మంత్రుల దగ్గర టైమ్‌వేస్ట్ చేసే కంటే ఎవరైనా కాంగ్రెస్ మంత్రుల వద్ద అవకాశం

తరువాయి 7వ పేజీలో

అయ్యో పాపం రోశయ్య!

రాష్ట్రమంత్రులందరిలోకి సీనియర్ - రోశయ్యగారు. ముఖ్యమంత్రికంటే కూడా సీనియర్. ఇటు వయస్సులో, అటు రాజకీయ అనుభవంలో, మధ్యలో ప్రభుత్వ నిర్వహణలో ఆయనదే పెద్దరికం. మామూలుగా అయితే అది ఆయనకు గౌరవం, హోదా తెచ్చి పెట్టాలి. కాని రాజశేఖరరెడ్డి మంత్రివర్గంలో మాత్రం మనశ్శాంతి లోపింప చేస్తున్నది. తనకు ఇబ్బంది కల్గించే అంశాలన్నీ రోశయ్య గారిపై తోసి వేస్తున్నాడు ముఖ్యమంత్రి. వాటిలో విద్యుత్ ఒకటి. కరెంటు శాఖను తాకడం అంటే కరెంట్ షాక్ తినడం క్రిందే లెక్కగా వుంది ఇప్పుడు. రైతులకు, ఒక బల్బుకు ఉచిత విద్యుత్ ఇవ్వడం కంటే కుక్క తోకకు వంకర తీయడం సులువైన పనిగా కన్పడుతున్నది. ఆ అంశాలపై జరిగే ప్రెస్ కాన్ఫరెన్స్‌లకు రోశయ్యను పంపుతున్నారు. అదెంత పెద్ద శిక్షో ఆయనకొక్కడికే తెలుసు. ఒక బల్బు వాడే వారికి పది రూపాయల సబ్సిడీ నిర్ణయాన్ని ప్రకటించేందుకు కూడా రోశయ్యనే పంపారు. పాపం ఆ పెద్దాయన ఎంత ఇబ్బంది పడ్డాడో - విలేకరుల ప్రశ్నలకు. ఒకదశలో తికమకపడిపోయి, ఏ పథకానికి ఎంత ఖర్చు అన్న అవగాహన మాకు లేదు అని ఒప్పుకున్నట్లు ప్రకటిం చాడు.

మరొక ప్రక్క అమీర్‌పేట ధరంకరం రోడ్లో స్వంత ఇల్లు కట్టుకోవడం కూడా తలనొప్పిగా మారింది ఆయనకు.

తరువాయి 7వ పేజీలో

ప్రారంభోత్సవ కృతజ్ఞతలు



మా నూతన షోరూం ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఖాతాదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు.

అన్ని కంపెనీల సెల్ ఫోన్లు తక్కువ ధరలకే అమ్మకం

ESSAR ELECTRONICS

మయూరి రెస్టారెంట్ ఎదురు వరుస, ట్రంకురోడ్డు, నెల్లూరు. సెల్: 98851 18423

విద్యుత్ వ్యవస్థ కుప్ప కూలనున్నదా?

రైతులకు ఉచిత విద్యుత్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన తొందరపాటు తనం వల్ల మొత్తం విద్యుత్ పంపిణీ వ్యవస్థే కుప్ప కూలే ప్రమాదం కన్పిస్తున్నది. రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి తీసుకున్న నిర్ణయం రైతుల ఆర్థిక పరిస్థితి దృష్ట్యా చూస్తే సమంజసమైనదే. రైతులకు ఆ మాత్రం ప్రభుత్వ మద్దతు ఎంతో అవసరం. పైగా వ్యవసాయ రంగం నుంచి వస్తున్న రాబడి కూడా పెద్ద లెక్కలోది కాదు. రాష్ట్రంలో విద్యుత్ బిల్లుల ద్వారా వసూలయ్యే మొత్తం 9వేల కోట్లకు పైన వుంటుంది; వ్యవసాయ మోటార్ల ద్వారా వచ్చే మొత్తం మాత్రం కేవలం 450కోట్లకు లోపు. ఆ చిన్న మొత్తానికి సబ్సిడీ ఇవ్వడం పెద్ద కష్టం కాబోదు. అందువల్లనే ఆర్థిక శాస్త్రవేత్తలందరు వద్దు అని వారించినా రాజశేఖరరెడ్డి గారు మొండిగా ఈ పథకాన్ని అమలు చేశారు. అయితే దాని అమలుకు ప్రదర్శించిన తొందరపాటు తనం మాత్రం పెను రాజకీయ, ఆర్థిక సంక్షోభానికి దారి తీసే ప్రమాదం కన్పిస్తున్నది.

ఉచిత పథకం అన్న ప్రకటన వెలువడగానే రైతాంగం విద్యుత్‌పై తమకు ఎక్కడలేని హక్కు వచ్చినట్లుగా భావిస్తున్నది. కరెంట్ తీగలకు గడలు తగిలించి మరీ కొత్త మోటార్లు బిగించి వేశారు. దానితో కరెంట్ వాడకం విపరీతంగా పెరిగింది. రాయలసీమ, తెలంగాణా జిల్లాలలో ఇప్పటికే పరిస్థితి అదుపు తప్పి పోతున్నది. విద్యుత్ సిబ్బంది గ్రామాలకు వెళ్లి, రైతులను నివారించే పరిస్థితి లేనే లేదు. అడ్డం చెప్పబోతే అధికారులను కొట్టబట్టున్నారు రైతులు. రాష్ట్రంలో రోజుకు 170 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను పంపిణీ చేసే వ్యవస్థ వున్నది మనకు. మంచి ఎండా కాలంలో కూడా విద్యుత్ వినియోగం 160 మిలియన్ యూనిట్లకు మించకుండా జాగ్రత్త పడుతున్నారు అధికార్లు. అంతకంటె ఎక్కువైతే కోత పెట్టడం, లోడ్ షెడ్డింగ్ చేయడం జరుగుతుంది. ఉచిత విద్యుత్ అన్న తర్వాత రాష్ట్రంలో విద్యుత్ వినియోగం విపరీతంగా పెరిగి పోయింది. సాధారణంగా సెప్టెంబర్ నెలలో 125 నుంచి 130 మిలియన్ యూనిట్ల మధ్య వుంటుందట వినియోగం. కానీ ఈ వారంలో అది 163 మిలియన్ యూనిట్లను తాకింది. వ్యవసాయ మోటార్ల సంఖ్య పెరగడం వల్లనే ఈ అదనపు వాడకం అని అధికారుల భావన. విద్యుత్ వాడకం ఇదే రీతిలో పెరిగితే పంపిణీ సామర్థ్యానికి మించిపోయే ప్రమాదం వుంది. ఒక్క నిముషం పాటు వాడకం 170 మిలియన్ యూనిట్ల స్థాయి దాటితే మొత్తం పంపిణీ వ్యవస్థే కుప్ప కూలి పోతుందని నిపుణులు భయపడుతున్నారు. అటువంటి ప్రమాదం జరిగితే దాన్ని సరిదిద్దడం అలివి కాని పని. పెరిగే వినియోగానికి అనుగుణంగా పంపిణీ వ్యవస్థను ఆధునీకరించాలంటె ఐదు వేల కోట్ల రూపాయల పెట్టుబడి అవసరమట. ఇప్పట్లో అది అసాధ్యం. మూడు కూడా అందని విషయం. ఉచిత విద్యుత్ వల్ల అసలు కరెంట్ లేకుండా పోయే ప్రమాదం ఏర్పడితే - ఇటు రాష్ట్ర ప్రభుత్వము, అటు కాంగ్రెస్ పార్టీ కూడా రాజకీయంగా తీవ్రంగా నష్టపోతాయి. ఆర్థికంగా రాష్ట్రం దివాళా తీస్తుంది. ఈ ప్రమాదాన్ని ముందుగానే గమనించి, సరైన జాగ్రత్తలు తీసుకునే వారు కన్పించడం లేదు.

దినపత్రికలు కొంపే ముంచేటట్లున్నాయి

వెయ్యి తుపాకులకంటె నాలుగు ప్రతికూలమైన పత్రికలను చూసి భయపడుతానని చెప్పాడొకసారి ప్రపంచ నియంత నెపోలియన్. ప్రజాస్వామ్య ప్రభుత్వాలకు పత్రికల అవసరం అంతకంటె వందరెట్లు ఎక్కువగా వుంటుంది. ఈ అవసరాన్ని గుర్తించడంలో ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారు చేస్తున్న పొరపాటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి పెద్ద ఇరకాటంగా పరిణమిస్తున్నది. తెలుగులో మూడు ప్రధాన దినపత్రికలున్నాయి. అందులో ఈనాడు మొదటిది. దాని ప్రాచుర్యం, ప్రజలపై దాని ప్రభావం తిరుగులేనివి. ఈనాడులో రాకుంటె ఎంత పెద్ద వార్త అయినా వార్త క్రింద పరిగణనకు రాదు. దాదాపు పది లక్షల ప్రతుల సర్క్యులేషన్ వుంది దానికి. వార్త దినపత్రిక, ఆంధ్రజ్యోతి ద్వితీయ, తృతీయ స్థానాలలో వున్నాయి. ఆంధ్రభూమి, ఆంధ్రప్రభ, ప్రజాశక్తి, విశాలాంధ్ర వంటి పత్రికలు పేరుకు మాత్రమే వున్నట్లు లెక్క; ప్రజల మీద వారి ప్రభావం నామమాత్రం. ఇంగ్లీషులో హిందూ, డెక్కన్ క్రానికల్ పత్రికలు ప్రాచుర్యం కల్గినవి.

చంద్రబాబు నాయుడు తన తొమ్మిదేళ్ల పరిపాలనలో - పత్రికలను మంచి చేసుకోవడం అనే విద్యను అనితర సాధ్యంగా ప్రదర్శించి చూపాడు. పత్రికా యాజమాన్యాలతో సన్నిహిత సంబంధాలు కొనసాగించే వారాయన. అది వీలు కానప్పుడు పత్రికలలో పనిచేసే కీలకమైన విలేకరులు, సంపాదకులను మంచి చేసుకునే వాడు. దానితో చంద్రబాబుకు వ్యతిరేకంగా ఒక వార్త రావాలంటె బ్రహ్మప్రయత్నమయ్యేది. ప్రతిపక్షాలు ఎంత అరిచి గీపెట్టినా కొన్ని వివాదాస్పద విషయాలలో చంద్రబాబు

ప్రమాదాన్ని పసిగట్టడంలో రాజశేఖర్‌రెడ్డి గారు ఇంకా జాగుచేస్తే కోలుకోని నష్టం ఖాయం

వాదన మాత్రమే ప్రముఖంగా వెలుగులోకి వచ్చేది. ఆయన ఎన్ని ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకున్నా వాటి ప్రభావం రాజకీయంగా కన్పించక పోవడానికి ఈ మంచి చేసుకునే విద్యే కారణం. ఆయన పాపం పండడానికి తొమ్మిదేళ్లు పట్టింది. కానీ రాజశేఖరరెడ్డి విషయంలో అది జరగడం లేదు. పత్రికలన్నీ కూడకట్టుకుని, ఒక పథకం ప్రకారం ప్రభుత్వ

తొరవ 7వ పేజీలో

జిల్లాపై పనబాక పెత్తనం

జిల్లా కాంగ్రెస్ రాజకీయాలలో ఒక నూతన అధ్యాయానికి తెర తీస్తున్నది కేంద్ర మంత్రి, నెల్లూరు లోక్‌సభ సభ్యురాలు పనబాక లక్ష్మి. జిల్లాలో తానొక ప్రబలమైన రాజకీయ శక్తిగా బలపడడానికి, ఆ విషయం తతిమా వారికి అర్థమయ్యేటట్లు చూడడానికి ప్రయత్నిస్తున్నారామె. ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి నెల్లూరు పర్యటన అర్ధాంతరంగా రద్దు కావడం ఇందులో ఒక భాగం.

నెల్లూరు బైపాస్ రోడ్డు, పెన్న మీద రెండవ వంతెనల నిర్మాణం నెలక్రితం పూర్తి అయ్యాయి. సోమ అనే కాంట్రాక్ట్ కంపెనీ నిర్మించిన రోడ్డు ఇది. వారికి రాజశేఖరరెడ్డి గారితో సన్నిహిత సంబంధాలు వున్నాయి. అందువల్ల ఆయన చేత దానికి ప్రారంభం తల పెట్టారు. తేదీ నిర్ణయించుకున్నారు; అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పల్లెబాటలో భాగంగా ముఖ్యమంత్రి అక్టోబర్ 4తేది నెల్లూరు రానున్నప్పటికీ - అంతకంటె ముందుగానే ఆయన్ను నెల్లూరుకు పిల్పించాలనుకున్నారు వారు. ఈ పర్యటనలో జిల్లా ఎమ్మెల్యేలు, జిల్లా మంత్రి




ముఖ్యమంత్రి పర్యటన రద్దు, లల్లూప్రసాద్ రాకపోకలపై అజమాయిషీ ద్వారా తానొక ప్రబల రాజకీయ శక్తి అని నిరూపించుకొన్నారు పనబాక లక్ష్మి.

ప్రమేయం లేదు. అయితే అందుకు వారెవ్వరు అభ్యంతరం చెప్పలేదు కూడా. కాని పనబాక లక్ష్మి గారు అడ్డు పుల్ల వేశారు. ఈ రోడ్డు నిర్మాణం జాతీయ రహదారుల విభాగంలో భాగం కాబట్టి; కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని కార్యక్రమం ఎమ్పీనైన తన ప్రమేయం లేకుండా జరగడం ఆమెకు నచ్చలేదు. ముఖ్యమంత్రికి ఏమి చెప్పారో తెలియదు కాని - పర్యటన రద్దు అయ్యింది.

ఇదే సమయంలో కేంద్ర రైల్వే మంత్రి లాలు ప్రసాద్ యాదవ్‌ను నెల్లూరుకు రప్పిస్తున్నారు లక్ష్మి గారు. ఇది పూర్తిగా ఆమె స్వంత కార్యక్రమం. తిరుపతి నుంచి బిట్రగుంట వరకు అంతా ఆమె ఏర్పాట్లే. మరొకరికి అవకాశం ఇవ్వడం లేదు. ఆఖరకు తిరుపతి ఎమ్పీ చింతా మోహన్ కూడా వెనుకబడి పోయాడు లక్ష్మి ముందు. జిల్లాలో ఒక్క ఎమ్మెల్యేను సంప్రదించకుండా, వారి పాత్ర లేకుండా ఈ కార్యక్రమం పెడుతున్నారామె. డిసిసి అధ్యక్షుడు సి.వి.శేషారెడ్డిని మాత్రం వాడుకుంటున్నట్లున్నారు. ఆయన చేత, డిసిసి పక్షంగా రైల్వే

తొరవ 6వ పేజీలో



స్వర్గీయ శ్రీమతి స్వర్ణప్రసాద్ (మణెమ్మ)

బాష్పాంజలి

మా ఆప్తులు శ్రీ మేలిరెడ్డి కృష్ణప్రసాద్ (అడ్వకేట్, నెల్లూరు) గారి సహధర్మచారిణి

శ్రీమతి స్వర్ణప్రసాద్ (మణెమ్మ) గారు

తేది: 12.9.04 స్వర్గలోకప్రాప్తి చెందారు.

వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెల్యుతూ, బాష్పాంజలి ఘటిస్తున్నాము.

కనుపూరు మోహన్‌రెడ్డి
చంద్రమౌళినగర్
నెల్లూరు.

ముఠాలను మట్టుబెట్టండి!

అనంతపురం ముఠా హత్యలు రాష్ట్రంలో తీవ్రమైన రాజకీయ సంచలనానికి దారి తీస్తున్నాయి. రాయలసీమలో ముఠా హింస ఇప్పుడు కొత్తగా వచ్చింది కాదు. కొన్ని తరాలుగా రాళ్ల సీమను రక్తసిక్తం చేస్తున్న రాజకీయ వ్రణం అది. కానీ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి దానికొక ప్రత్యేక ప్రాధాన్యత వచ్చింది. అది ఆయన తప్పు కాదు; ఆ హింసకు ఆయన బాధ్యుడు కాడు; హింసకు కారకులైన వారిని రక్షించే ప్రయత్నం చేయడం లేదు. చంపేవారు ఆయన ప్రత్యర్థులు కారు; చచ్చేవారు ఆయన అనుచరులూ కారు. కాని నింద మాత్రం ఆయన మీద పడుతున్నది. తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు నక్కజిత్తుల నైపుణ్యం ఫలితం అది. రాష్ట్రంలో ఏ చిన్న సంఘటన జరిగినా దాన్ని పెద్ద ప్రమాదంగా చిత్రించి, ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టడానికి ఆయన పన్నుతున్న వ్యూహం ఫలించబట్టే అనంతపురం హత్యలు ఇంత రాజకీయ రాద్ధాంతానికి నోచుకుంటున్నాయి. నిజానికి ఆ జిల్లాలో చావులు, చంపడాలు సర్వసాధారణం. ముఠా కక్షలు ఒక ప్రక్క, రాజకీయ ప్రత్యర్థులను భౌతికంగా నిర్మూలించే దుష్ట సాంప్రదాయం మరొక ప్రక్క అనంతపురం కరవు సీమలో తరచూ రక్తపుటేరులు పారడానికి కారణమౌతున్నాయి. గత తొమ్మిదేళ్ల తెలుగుదేశం పరిపాలనలో దాదాపు మూడు వందల మంది ఇట్లా నిహతులై వుంటారని అంచనా. అందులో ఒక్క పరిటాల రవి ప్రత్యర్థుల సంఖ్యే వందకు పైగా వుంటుందని చెప్తారు. రవిని ధిక్కరించిన వారు వూరు వదలిపెట్టి పారిపోనన్నా పోవాలి; లేకుంటే కాటికి పయనం కట్టాలి అన్నది ఆ జిల్లాలో అందరెరిగిన సత్యం. ముఠా కక్షలకు రాజకీయ బురద పులమడమే కాకుండా; నక్సలైట్ల చేత, పోలీసుల ఎన్‌కౌంటర్ల ద్వారా కూడా హత్యలు చేయించే నైపుణ్యం రవి సంతరించుకున్నాడని చెప్తారు. ఒక్క మాటలో చెప్పాలంటే గడిచిన దశాబ్దమంతా అనంతపురం అంటే పరిటాల రవి సామ్రాజ్యం క్రింద లెక్క. ఓబుల్‌రెడ్డి, ఎస్‌వి రమణా రెడ్డి వంటి ముఠా నేతలు హతమైన తీరు పరిటాల రవి హింసా నైపుణ్యానికి ప్రతీకలు. టివి బాంబు సృష్టికర్త కూడా ఆయనే అని చెప్తుంటారు. వాటికి ప్రతీకారంగా ఆయన పైన కారుబాంబు ప్రయోగం జరిగింది; కానీ అదృష్టం బాగుండి ఆయనకేమీ కాలేదు.

తెలుగుదేశం ప్రభుత్వంలో ముఠా నేతలు రెచ్చిపోయిన తీరుకు పలనాటి సీమ కూడా ఒక వుదాహరణగా చెప్పుకోవాలి. గత తొమ్మిదేళ్లలో గుంటూరుజిల్లా అనంతపురాన్ని మించిపోయింది అనడం అతిశయోక్తికాదు. కోడెల శివప్రసాద్ ఇచ్చిన అండ, ప్రోత్సాహంతో ఎందరో గ్రామ ముఠా నేతలు తమ పాత కక్షలు తీర్చుకున్నారు; ప్రత్యర్థులను హతం చేశారు.

అన్ని సంవత్సరాలుగా అణగారి పోయిన వారికి ఒక్కసారిగా స్వేచ్ఛ లభించే సరికి ప్రతీకారం తీర్చుకోవాలన్న తొందర కన్పిస్తున్నది. ఆ కోణం నుంచి చూస్తే ఈ హింసకు చంద్రబాబు ప్రభుత్వమే బాధ్యత వహించాలనడం తప్పు కాదు. ఆయన ప్రభుత్వమే కనుక నిజాయితీగా, చిత్తశుద్ధితో పరిటాల రవి, కోడెల శివప్రసాద్ వంటి ముఠా నేతలను అదుపు చేసి వుంటే ప్రతీకారం అన్న మాటకు ఆస్కారం వుండేది కాదు. అప్పుడంతా ముఠాలను ప్రోత్సహించి, ఇప్పుడు రక్తపాతం జరిగి పోతున్నదని గుండెలు బాదుకుంటే ఎట్లా?

చంద్రబాబు చేసిన తప్పు చేయక పోవడమే ఇప్పుడు రాజశేఖరరెడ్డి మీద వున్న బాధ్యత. ముఠాతత్వం ఎవరికీ క్షేమం కాదు; ఏ రకంగానూ ప్రోత్సహించదగింది కాదు. నాలుగైదు నియోజక వర్గాలలో గెలుపు కోసం మొత్తం రాష్ట్రాన్ని రౌడీల హస్తగతం చేయడం దుష్ట సాంప్రదాయం. ముఠాలను తుదముట్టించడం ఏ ప్రభుత్వానికైనా తప్పనిసరి కర్తవ్యం. ప్రతీకార హత్యలు జాస్తిగా వున్నాయి కాబట్టి ఒక్క అనంతపురం జిల్లా వరకు ఈ సమస్య పరిమితం అనుకుంటే పొరపాటు. కర్నూలు, గుంటూరు జిల్లాలలో కూడా ఈ విషపురుగు ప్రమాదకరంగా వ్యాపించి వుంది. ముఠా నేత ఏ పార్టీకి చెందిన వాడైనప్పటికీ, తనామనా అనే తేడా చూపకుండా కఠినంగా అణిచివేయడం అవసరం. ముఠాతత్వంతో తుపాకులు చేతపట్టి, హత్యలు చేసి, రౌడీయిజం చలాయించి ధనార్జనకు పూనుకోవడం ఇటీవలి కాలంలో ఒక అలవాటుగా మారింది. కర్నూలు జిల్లాలో ఇటువంటి దుష్టులు ఎమ్మెల్యేలుగా గెలిచి, టెండర్ల సమయంలో కాంట్రాక్టర్ల నుంచి కోట్లకు కోట్లు గుంజుకోవడం చూసిన తతిమా ప్రాంతం ఎమ్మెల్యేలు కూడా అదే ధోరణి అనుసరించడానికి ప్రయత్నిస్తున్నారు. ముఠాల ప్రమేయమే లేని వరంగల్ జిల్లాలో దేవాదుల ప్రాజెక్టు కాంట్రాక్టర్లను ఎమ్మెల్యేలు బెదిరిస్తున్న తీరు అందుకు నిదర్శనం. ఈ దౌష్ట్యాన్ని ఇక ఎంతమాత్రం సహించడం ప్రభుత్వాలకు క్షేమం కాదు. పోటా, మోకా, పిడి వంటి కఠిన చట్టాలను వర్తింప చేసి; అధికార పార్టీ శాసనసభ్యులైనా సరే నిర్దాక్షిణ్యంగా వ్యవహరించి ముఠాలను మట్టుబెట్టడం చాలా అవసరం. అందులో ఏ మాత్రం జాగు జరిగినా రాష్ట్రానికి తీరని అపకారం జరుగుతుంది.

జమీన్‌రైతు
17-9-1954
పేజీలు:10 వెల: 0-2-0

ఇనాం రైతులకు రక్షణ

ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గం ఇనాం రైతుల రక్షణ విషయంలో తిరుపతిలో ఏమి తీర్మానం చేయలేదు. కాని విజయవాడలో 15తేది జరిగిన సాధారణ సభ్యుల సమావేశంలో ఈ దిగువ తీర్మానం చేయబడినట్టు తెలుస్తుంది. "1947 జూన్ 30 నుంచి తొలగించబడ్డ ఇనాం రైతులకు రక్షణ యివ్వాలె. అన్ని ఇనాములను 1908 ఎస్టేటు ల్యాండు ఆక్టులోని ఎస్టేట్ల నిర్వచనం క్రిందకు తీసుక రావాలె. అన్ని ఇనాములను, ఖండ్రిగలను ఎస్టేట్ల నిర్వచనంలో చేర్చాలె"1947 నుండి రక్షణ యివ్వడానికి రెవిన్యూ మంత్రి కోటిరెడ్డి గారు మాత్రం వ్యతిరేకించారట.

అన్నపూర్ణయ్య అస్తమయం

స్వాతంత్ర్య యోధుడు, అతివాద రాజకీయ నాయకుడు, పత్రికా సంపాదకుడు, మొహర్బాబా శిష్యుడు మద్దూరు అన్నపూర్ణయ్యగారు కొంత కాలం నుండి అస్వస్థులుగా వుండి 11తేది ఏలూరులో మరణించారు. 1920లోని విద్యార్థిగా గాంధీజి పిలుపుపై స్వాతంత్ర్య సమరాగ్ని గుండంలోకి దూకి, అన్ని వుద్యమాలలో పాల్గొని, ఆంధ్ర దేశంలో యివ్వరూ అనుభవించనంత కాలం జైలు జీవితాన్ని గడిపిన త్యాగి శ్రీఅన్నపూర్ణయ్య. వీరు కాంగ్రెస్, ఫార్వర్డ్ బ్లాకు, సోషలిస్టు పార్టీలలో వున్నారు. కాంగ్రెస్, నవశక్తి యిటీవల వెలుగు పత్రికలకు సంపాదకత్వం నెరపారు. ప్రభుత్వ నిర్బంధాలు కఠినంగా వున్న ఆ రోజులలో వెరుపు లేకుండా ఘాటైన విమర్శలు చేసేవారు అన్నపూర్ణయ్య గారు. ఇటీవల రాజకీయాల పట్ల విరక్తి జనించి, మెహర్బాబా భక్తులుగా ఆధ్యాత్మిక చింతనలో జీవితాన్ని గడుపుతుండిరి.

చనిపోవునప్పటికి వారి వయస్సు 56. అకాల మరణానికి గురియైన అన్నపూర్ణయ్య గారి ఆత్మకు భగవంతుడు శాంతిని ప్రసాదించుగాక! వారి ఆప్త బంధుమిత్ర వర్గాలకు ఈ సానుభూతి.

-జమీన్‌రైతు

నెల్లూరు ముచ్చట్లు

ఇస్మాయిల్‌కు 2నెలల శిక్ష

'నెల్లూరు న్యూస్' పత్రిక సంపాదకుడు మహమ్మద్ ఇస్మాయిల్‌కు, డైకస్ రోడ్డు గుడిసెల తీసివేతలో అధికార్లకు అడ్డు తగిలాడని పెట్టబడ్డ కేసులో జిల్లా మేజిస్ట్రేటు 16తేది 2 మాసాల కఠిన శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. 6 నెలలు సత్ప్రవర్తనకు 106 సెక్షన్ క్రింద పూచీ గూడా తీసుకోబడింది.

21వేల గుటకాయ స్వాహాకు బహుమానం

దంపూరు పంచాయతీ ప్రెసిడెంటు చేవూరు మహాదేవయ్యను, 21 వేల రూపాయలు ధైర్యంగా దుర్వినియోగం చేసినందుకు ఆలస్యంగానైనా ప్రభుత్వం ప్రాసిక్యూషన్ పుత్రర్పునిచ్చి సన్మానించింది. ఇందుకు సహకరించిన పంచాయతీ సభ్యులను గూడా కేసులో జేరుస్తారు లేండి - సందేహించనక్కర

తరువ 10పేజీలో

రాజశేఖరా! చూసి నడవరా!!

అవినీతి భూతం ఎంత భయంకరంగా తయారైనదంటే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పాలించేది అధికారులా, ప్రజా ప్రతినిధులా అని సందేహం కల్గుతుంది. తెలుగుదేశం పాలనలో ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు బరితెగించి పోయి రాజకీయ నాయకులను శాసించే స్థాయికి ఎదిగిపోయారు. ఖజానాలోని వేల కోట్ల రూపాయల దోపిడీ చేశారు. రాజకీయ నాయకులకన్నా, ఉన్నతాధికారుల సంపాదన మించిపోయిందనటంలో సందేహమేమి లేదు. రాష్ట్రంలో ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినా ప్రయోజనం కన్పించడం లేదు. ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిని ఐఎఎస్ అధికారులు ఒక పథకం ప్రకారం ఉచ్చులో ఇరికిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు రాజశేఖరరెడ్డి పడిన శ్రమ అంతింత కాదు. ప్రజా ముఖ్యమంత్రిగా ఆయన తెచ్చుకొన్న పేరు చరిత్రలో శాశ్వతంగా నిలచి పోవాలంటే ఆయన వాగ్దానం ఝరి ఆగాలి. ఐఎఎస్‌పై అదుపుతో పాటు, స్వంత మనుషులు పాలనలో జోక్యం చేసుకోకుండా చూడాలి.

గూడూరు వి.రమణయ్య

రాజకీయ నాయకులకు కనువిప్పు

ఉద్యోగస్తులను అవమాన పర్చడం విధి నిర్వహణలో అడ్డంకులు కల్గించడం, ఉద్యోగస్తులంటే హీనంగా మాట్లాడడం తెలుగుదేశం హయాంలో జాస్తి య్యింది. అధికారం మూన్నాళ్ల ముచ్చటని నాయకులు మర్చిపోతున్నారు. శాశ్వతమని అడ్డగోలుగా ప్రవర్తించి చేజర్ల ఎస్‌ఐను కొట్టినందుకు ఆత్మకూరు ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడికి జైలు శిక్ష పడింది. ఉద్యోగస్తులు పని చేయకపోతే పైఅధికార్లకు తెలియ జేయాలి. లేకుంటే కోర్టుకు పోవాలి. చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోకూడదు.

నెల్లూరు టి.వి.నారాయణ

ప్రపంచీకరణ ఆటవిక ప్రజాస్వామ్యం

ప్రస్తుతం డబ్బే దైవం. ఆరోగ్యం, ఆనందం, హోదా, అధికార దర్పం, వినోదం, శృంగారం, విలాసాలు, పాశ్చాత్య నాగరికత, మానసిక ధైర్యం. డబ్బే దుర్మార్గం, రౌడీతనం, ఆటవిక న్యాయం, దోపిడీకి మార్గం, అహంకారం, గర్వం, నైతిక విలువల పతనం, మానవత్వానికి తిలోదకం. డబ్బులేని వారికి దారిద్ర్యం, అనారోగ్యం, ఆత్మహత్యలు, అప్పుల బాధలు, మానసిక జబ్బులు, జీవితం మీద అనాశక్తి. కేంద్ర ప్రభుత్వం పుణ్యమా అని ప్రపంచీకరణ జరగడం వల్ల విలాస వస్తువులు వెల్లువలా వస్తున్నాయి. అధికారంలో వున్నవాళ్లు, అవకాశం వున్న వాళ్లు, దొంగ మార్గాలలో సులభంగా చొక్కా నలగకుండా, చెమట పట్టకుండా ఈజీ మనీ కోసం వెంపర్లాడడం ఎక్కువయ్యింది. సమాజంలో ఒకరు డబ్బులేక, తిండిలేక, పనిలేక, అనారోగ్యం, దుర్భర దారిద్ర్యంలో జీవచ్ఛవాలుగా బతుకుతున్నారు. ఇంకొకరు అధిక ధనంతో తోటి మనుషులను లెక్క చేయకుండా బతుకుతున్నారు. ప్రపంచీకరణ వల్ల రాజకీయ నాయకులు, ప్రభుత్వ అధికారులు, మేధావులు, పారిశ్రామికులు, సినిమా నటులు, డాక్టర్లు బాగుపడ్డారే గాని రైతులు, చేతి వృత్తులను నమ్ముకొన్న వారు మాత్రం నాశనమై పోయారు.

నెల్లూరు వి.ఆర్.రెడ్డి

దమ్మున్న జమీన్‌రైతు

రాష్ట్ర ప్రభుత్వం నిర్మించ తల పెట్టిన 26 నీటిపారుదల ప్రాజెక్టు పనులను తొమ్మిది మంది కాంట్రాక్టర్లకు దొడ్డిదారిన అప్పజెప్పడం ఘోరాతి ఘోరం. ఈ వ్యవహారమై హైకోర్టులో ప్రజా ప్రయోజన వాజ్యం వేసిన జమీన్ రైతు సంపాదకుడు నెల్లూరు డోలేంద్ర ప్రసాద్‌కు నా అభినందనలు. సంఘ విద్రోహ శక్తుల బెదిరింపులకు లొంగకుండా నిష్పక్షపాతంగా ప్రజలందరికీ ఉపకరించే విషయంలో డోలేంద్ర గారు చొరవ తీసుకోవడం ఆనందకరం. నెల్లూరు వెంకట్రామానాయుడు, శ్రీరామమూర్తి హయాంలోనూ 'జమీన్‌రైతు' ప్రజాధనం స్వాహా, అవినీతి కుతంత్రాలు, ప్రజా సమస్యల పరిష్కారమై సాహసోపేత పోరాటాలు చేసింది. అదే బాటను డోలేంద్ర గారు పుణికి పుచ్చుకోవడం ఆనందకరం. ఈ వ్యవహారంలో జమీన్ రైతు పాఠకులంతా డోలేంద్ర ప్రసాద్ గారికి అండగా నిలుస్తారు.

హైదరాబాద్ ప్రొఫెసర్ కె.నాగరాజారావు

బ్యాంకులకు భద్రత కల్పించాలి

జాతీయ బ్యాంకులతో పాటు కార్పొరేట్ బ్యాంకులనూ దోపిడీ దొంగలు దోచుకొంటున్నారు. బ్యాంకుల దోపిడీ సమస్య ప్రజల్లో ఆందోళన కల్గిస్తుంది. హైదరాబాద్‌లోని కెనరా బ్యాంకులో ఇటీవల 69లక్షల నగదు దోపిడీ అయ్యింది. సామాన్య, మధ్య తరగతి ప్రజలు ఇళ్లలో డబ్బు, నగలుంటే భద్రత లేదని బ్యాంకులో లాకర్లు తీసుకొని నగలను దాచుకొంటున్నారు. కాని ఇక్కడా భద్రత లేకపోవడం శోచనీయం. జరిగిన దురదృష్టకర సంఘటనల మూలంగానైనా బ్యాంకులు కలమేల్కోవాలి. బ్యాంకుల

తరువ 10పేజీలో

స్టేషన్‌లో సమస్యల కూత

జిల్లా కేంద్రమైన నెల్లూరు రైల్వేస్టేషన్‌లో పలు సమస్యలు తిష్టవేసి వున్నాయి. బిజెపి జాతీయ అధ్యక్షుడు వెంకయ్యనాయుడు నెల్లూరు రైల్వేస్టేషన్‌ను ఆదర్శ రైల్వేస్టేషన్‌గా మార్చను నిధులు మంజూరు చేయించినా వీటిని రైల్వేశాఖాధికారులు పూర్తి స్థాయిలో వినియోగించలేదు. రైల్వేస్టేషన్‌లో కాలిడగానే టిక్కెట్ కౌంటర్ల దగ్గర తొలి సమస్య మొదలవుతుంది. మొత్తం మీద నాలుగు కౌంటర్లు కూడా లేవు. టిక్కెట్లు తీసుకొనేలోపే రైళ్లు వెళ్లిపోవడం ప్రతినిత్యం జరుగుతుంది. స్త్రీలకు ప్రత్యేక

లాలూ జర దేఖో

కౌంటర్ లేకపోవడంతో టిక్కెట్ల కోసం వారు పురుషుల మధ్య నిలబడాల్సి వస్తుంది. ప్రతినిత్యం 58 రైళ్లు వచ్చే ఈ స్టేషన్‌లో ఏ రైలు ఏ ప్లాట్‌ఫారం మీద నిలబడుతుందో వివరాలు తెలియజేసే బోర్డులు లేవు. దీంతో టిక్కెట్లు తీసుకొన్నాక ప్రయాణీకులు లగేజిలతో ప్లాట్‌ఫారాలు మారను ఇక్కట్లు పడుతున్నారు. మూడు నిముషాలు మించి ఏ రైలు, స్టేషన్‌లో ఆగక పోవడంతో బోగీలు ఎక్కడ ఆగేది వివరాలు తెలియక తిప్పలు తప్పడం లేదు. స్టేషన్ ఆవరణలోని

తొరవ 11వ పేజీలో

విషజ్వరాల కోరల్లో నెల్లూరు

నెల్లూరు పట్టణంలో విషజ్వరాలు సోకి వందలాది పిల్లలతో చిన్న పిల్లల ఆస్పత్రులు కిటకిటలాడుతున్నాయి. గత రెండు మూడేళ్లుగా ఆగష్టు, సెప్టెంబరు, అక్టోబరునెలల్లో జిల్లాలో విషజ్వరాలు, మెదడువాపు వ్యాధి, డెంగ్యూ జ్వరాలు విజృంభిస్తున్నాయి. గత ఏడాది మెదడువాపు, డెంగ్యూ జ్వరం సోకి ఐదు మంది పిల్లలు చనిపోయారు. కాని వైద్య ఆరోగ్య శాఖ జిల్లాలో మెదడువాపులతో పిల్లలెవరూ మరణించ లేదంటుంది. డెంగ్యూ జ్వరం చిన్నపిల్లల పట్ల ఎంత ప్రాణాంతక

నిద్రమత్తులో ఆరోగ్య శాఖ

మైందీ ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. వాతావరణంలో వచ్చే మార్పులు, వర్షం, అపరిశుభ్రత, మురికినీరు వ్యాధి తీవ్ర తరమయ్యేందుకు దోహద పడతాయి. చెత్తకుప్పలు, అంగుళం నీరు కదలని మురికి కాల్వలు, కలుషిత నీటిని మంచినీటి కొళాయిల ద్వారా సరఫరా చేస్తూ ఈ వ్యాధులు విజృంభించను మునిసిపాలిటి పరోక్ష కారణమవుతుంది. ఇప్పటికైనా వైద్య ఆరోగ్యశాఖాధికారులు, మునిసిపల్ అధికారులు కుంభకర్ణ నిద్ర వీడి వ్యాధులు ప్రబలకుండా ఒక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఎంతైనా వుంది.

పేలుడుకు ముగ్గురు బలి

నెల్లూరు రాజేంద్రనగర్‌లో పొర్లుకట్ట ప్రాంతంలోని ఒక గిరిజనుడి ఇంట్లో బాణా సంచా తయారీ కోసం నిల్వ చేసిన పేలుడు పదార్థాలపై నిప్పు రవ్వ పడి ఇల్లు అంటుకొన్న ఘటనలో ఇద్దరు సజీవ దహనం కాగా, మరొకరు చికిత్స పొందుతూ మరణించారు. 11తేది రాత్రి లక్ష్మమ్మ, వెంకట సుబ్బయ్య, అమ్మల్లమ్మ, అజయ్‌బాబు, శ్రీనివాస్ రాత్రి 10.30గంటల వరకు ఇంట్లో టివి చూశారు. నిద్రకు ఉపక్ర మించే ముందు 'జెట్' వెలిగించారు. గాలికి నిప్పురవ్వ ఎగిరి బాణాసంచా తయారీకి వాడే నల్లమందు మీద పడడంతో పెద్ద శబ్దంతో మంటలు రేగాయి. నిద్ర నుంచి మేల్కొని లక్ష్మి, అమ్మల్లమ్మ, ఇద్దరు పిల్లలను ఎత్తుకుని బయటకు వచ్చే సరికి వారి శరీరాలు బాగా కాలిపోయాయి. రెండేళ్ల అజయ్‌బాబు, వృద్ధుడైన వెంకటసుబ్బయ్య బయటకు రాలేక మంటల్లో చిక్కుకొని సజీవ దహనమయ్యారు. శరీరం బాగా కాలి పెద్దాస్పత్రిలో చికిత్స పొందుతూ శ్రీనివాస్ మరణించారు. పొర్లుకట్ట, రంగనాయకులపేట ప్రాంతాల్లో ఇళ్లలోనే బాణా సంచా తయారు చేస్తున్నారు. గతంలో మూడుచోట్ల ఇటువంటి

తొరవ 11వ పేజీలో



సమగ్ర భూమి అభివృద్ధి పథకంపై వెలుగు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అనంతరాము. వేదికపై ఆత్మకూరు ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడు, జెసి శ్రీధర్, రాపూరు ఎమ్మెల్యే రామనారాయణరెడ్డి, వెలుగు పిడి విజయకుమార్ ఆశీనులై వున్నారు.

వి'నాయకుల' దాదాగిరి

నెల్లూరు పట్టణంలో వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ఏర్పాటు చేస్తున్న వినాయక విగ్రహాల పందిళ్ల వద్ద ఖర్చుల కోసం బలవంతంగా చందాలు వసూలు చేస్తున్నారు. వ్యాపారస్తులు చవితి చందాలు వసూలు చేస్తున్న అల్లరిమూకల గొడవను భరించ లేకున్నారు. బాలాజీనగర్‌లో అడిగినంత చందా ఇవ్వలేదని ఒక వ్యాపారస్తునిపై చందాలు వసూలు చేస్తుండిన అల్లరి మూకలు దాడి చేశాయి. పట్టణంలోని వందకు పైగా కూడళ్లలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి సెంటర్‌లో రెండు మూడు బ్యాచ్‌లు తామంటే తాము వినాయకుని విగ్రహ ప్రతిష్ట చేస్తున్నా మని విగ్రహం, లైటింగ్, అన్నదానం, ఇతర ఖర్చులకు భారీ వసూళ్లు మొదలు పెట్టారు. షాపుల వాళ్ల నుంచి 1116 రూపాయలకు తక్కువ చందా తీసుకో వడం లేదు. ఆయా ప్రాంతాల్లోని ప్రముఖులు, ఉద్యోగస్తులు, గృహస్తులనూ వదలడం లేదు. చందా ఇవ్వకుంటే సాయంత్రం వేళ తాగి వచ్చి షాపుల వద్ద గందరగోళం చేస్తున్నారు. మరికొందరు నిమజ్జనం రోజు అంతు చూస్తామని బెదిరిస్తున్నట్లు వ్యాపారస్తులు చెబుతున్నారు. గత వారం పది రోజులుగా చవితి చందాల మూలంగా బార్లు, బ్రాందీషాపులు అల్లరిమూకలతో కళకళ లాడుతున్నాయి. వీధుల్లో వినాయక విగ్రహాల ఏర్పాటుకు తప్పని సరిగా పోలీసు అనుమతి పొందాలి. విద్యుత్ శాఖ అనుమతి పొంది లైటింగ్ ఏర్పాటు చేసుకోవాలి. కాని ట్రాఫిక్‌కు అడ్డంగా చాలా చోట్ల వినాయక విగ్రహాల ప్రతిష్టకు ఏర్పాట్లు జరిగిపోయాయి. లైటింగ్ ఏర్పాట్లకు సిమెంటు రోడ్లు బద్దలయ్యాయి. విగ్రహాల వద్ద పూజలు, ఇతర కార్యక్రమాలకు పది గంటల తర్వాత అనుమతి ఇవ్వమని పోలీసు శాఖ ప్రకటించగా 11 గంటల వరకు అనుమతి ఇవ్వాలని వినాయక చవితి ఏర్పాట్ల పర్యవేక్షణ కమిటి జిల్లా కలెక్టర్‌ను కలసి కోరింది. మొత్తం మీద వినాయక చవితి పండుగ వ్యాపారస్తులు, వీధుల్లో ప్రముఖులు, ఉద్యోగస్తులతో పాటు గృహస్తుల జేబులు చిల్లులు పడేలా చేస్తోంది.

పట్టించుకొనే వారేరి?

ఈ ఎస్ఐ సామాన్యుడు కాడు!

నెల్లూరు పట్టణ ఆరవ పట్టణ పోలీస్‌స్టేషన్ ఎస్ఐ నజీర్ బాషాపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ స్టేషన్‌కు ఆఫీసర్ ఎస్ఐనా ఆయనకు బ్రోకరుగా వ్యవహరించే రమణయ్యానో అర్థం కావడం లేదు. స్టేషన్‌కు వచ్చే కేసులను తుమ్మిని బొమ్మిని చేస్తూ ప్రతినిత్యం మామూళ్లు వసూలు చేసి సాయంత్రం ఎస్ఐకు అధిక మొత్తం

తొరవ 11వ పేజీలో



లయన్స్ క్లబ్ ఆఫ్ నెల్లూరు - ప్రెస్ నేతృత్వంలో ఎల్‌యసి డిఎం సుబ్బారామిరెడ్డిని సన్మానిస్తున్న క్లబ్ రీజన్ ఛైర్మన్ చంద్రశేఖర్, టీజియన్ ఛైర్మన్ ఎస్కే ఖుద్దూస్, కరణం శ్రీనివాసులు, ఎస్.ప్రభాకర్ తదితరులు

జిల్లాలో 'ఆకలి' కేకలు

జిల్లాలో వెలుగు ప్రాజెక్టు నేతృత్వంలో అమలు జరుగుతున్న పనులపై ఎమ్మెల్యేలు నిరసన గళం విప్పుతున్నారు. పథకం అమలు జరుగుతున్న తీరుతెన్నులపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇంత జరుగుతున్నా కోట్లాది రూపాయలు విడుదలైన ఈ పథకంపై పారదర్శకత, జవాబుదారీతనం లేకపోవడం ఆశ్చర్య పరుస్తుంది. 2003 ఫిబ్రవరి నెలలో జిల్లాలో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు 41 మండలాల్లో అమలులో వుంది. ప్రాజెక్టులో డైరెక్టర్, ఎసిడిలు, ఎపిఎంలు, సిసిల

సగం మంది పేదలట

హోదాల్లో 150మందికి పైగా సిబ్బంది పనిచేస్తున్నారు. కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి కలెక్టరేట్‌ను మించిన సౌకర్యాలతో వెలుగు కార్యాలయ నిర్మాణాన్ని పూర్తి చేశారు. వెలుగు సిబ్బంది చేసిన సర్వేనే ప్రతి ప్రభుత్వ పథకాన్ని అమలు పర్చను ఈ మధ్య ప్రామాణికంగా తీసుకొంటున్నారు. వెలుగు సిబ్బంది చేసిన సర్వేలో జిల్లాలో 5.3లక్షల కుటుంబాలున్నాయి. వీరిలో లక్షా 92వేల కుటుంబాలు కటిక దారిద్ర్యాన్ని అనుభవిస్తున్నాయి. మరో 95వేల

తొరవ 11వ పేజీలో

జిల్లాలో ఎయిడ్స్ ఘంటికలు

ఎయిడ్స్ వ్యాధి ఎక్కువగా 15 నుంచి 20 సంవత్సరాలలోపు వయస్సున్న యువతీ, యువకుల్లో వ్యాపిస్తుందని జిల్లా కలెక్టర్ రాజశేఖర్ చెప్పారు. 14తేది కస్తూర్బా కళాక్షేత్రంలో ఆరోగ్యం, విద్యాశాఖలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన వర్క్‌షాపులో ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఈ వయస్సున్న వారిలో ఎయిడ్స్ వ్యాపించడం ప్రమాద సూచికన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో జిల్లాలో గత రెండేళ్లుగా వివిధ పాఠశాలల్లోని 9, 10 తరగతులు చదివే విద్యార్థులకు ఎయిడ్స్‌పై ప్రత్యేక శిక్షణనిచ్చేందుకు నోడల్ ఉపాధ్యాయులను

పారాహుషార్

ఎంపిక చేసి ఎయిడ్స్ గూర్చి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ఈనెల 17 నుంచి 23వ తేది వరకు డివిజన్ స్థాయిలో హెచ్ఐవి, ఎయిడ్స్ గూర్చి ఉపాధ్యాయులకు, ఎయిడ్స్ రిసోర్స్ పర్సన్ ద్వారా శిక్షణా తరగతులు నిర్వహిస్తామన్నారు. జిల్లాలోని అన్ని ప్రాథమికోన్నత పాఠశాలల్లో 9, 10 తరగతులు చదివే విద్యార్థులకు ఈ నెల 27తేది నుంచి 30 తేదిలోగా ఎయిడ్స్‌పై అవగాహన కల్గించేందుకు శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. జాయింట్ కలెక్టర్ శ్రీధర్, ఎయిడ్స్ నోడల్ అధికారి కన్నయ్య, డిఇఓ లక్ష్మిరాజ్యం, డైట్ కాలేజి ప్రిన్సిపాల్ పి.భాస్కర్‌రెడ్డి, డిప్యూటీ డిఇఓలు, ఎంఇఓలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నైట్ బీట్ నిద్రపోతోందా?

నెల్లూరు పట్టణ శివారు ప్రాంతాల్లో రాత్రిపూట పోలీసు గస్తీ లేకపోవడం వల్ల దొంగతనాలు ఎక్కువయ్యాయి. పడారుపల్లి, సుందరయ్య కాలనీ, దొంతాలి రోడ్డు ప్రాంతాల్లో రాత్రిపూట గస్తీని పోలీసులు మర్చిపోవడం వల్ల పడారుపల్లి మొగుదాల్లో మినీ బైపాస్‌నానుకొని కాపురముండే ఎంజి బ్రదర్స్ అధినేత గంగాధరం ఇల్లును దోపిడీ దొంగలు దర్జాగా మంగళవారం తెల్లవారు జామున దోచుకొన్నారు. గతంలోనూ గంగాధర్ ఇంటిని దోచుకొను దొంగలు విఫలయత్నం చేయగా కొన్నాళ్లు రాత్రిపూట ఈ ప్రాంతంలో పోలీసు గస్తీ ఏర్పాటు చేశారు. ఈ మధ్య గస్తీని పూర్తిగా మానివేయడంతో పంజాబ్‌కు చెందిన కంజర్‌బట్ ముఠా వారం పది రోజుల పాటు ఈ వ్యవహారాన్ని గుర్తించి 20లక్షలకు పైగా దోపిడీ చేశారు. ఈ ముఠా ఇంట్లో వుండే మగవారు; కాపలా వుండే వ్యక్తుల వివరాలు సేకరించి అదును చూసి ఈ దోపిడీకి పాల్పడినట్లు పోలీసులు ఒక అభిప్రాయానికి వచ్చారు. 14 తేది గంగాధరం వ్యాపార పనుల నిమిత్తం బెంగుళూరు వెళ్లారు. దీన్ని గమనించిన ముఠా రాత్రి 12.30 ప్రాంతంలో గంగాధర్ ఇంటి

తొరవ 11వ పేజీలో

జిల్లా వార్తలు

ఇక్కడ కాసుల గల గల

దగదర్తి పోలీస్‌స్టేషన్‌లో కాసులిస్తే గాని పనులు జరగడం లేదు. ఆ స్టేషన్‌కి ప్రజలు పోకుండా వుండాలి తప్ప పోతే మాత్రం తిరుపతికి పోయినంత పని. ఫిర్యాదు వచ్చిందంటే ఎస్‌ఐ దగ్గర నుంచి ఎఎస్‌ఐ, రిసెప్షనిస్ట్‌ల వరకు డబ్బులు యివ్వాల్సిందే. లేకుంటే రోజుల తరబడి స్టేషను చుట్టూ తిరగాల్సిందే. ఇందులో విచిత్రం ఏమిటంటే ఫిర్యాదు ఇచ్చిన వారితో పాటు ముద్దాయి నుంచి కూడా డబ్బులు వసూలు చేయడం. ఈ స్టేషన్‌కి ప్రతినెల లిక్కర్ సిండికేట్ నుంచి 12వేలు, కె.ఎన్.ఆర్.పాటిల్ సంస్థ నుంచి 5వేలు, ఇతరత్రా ఒక 10వేలు మామూళ్లు వస్తుంటాయి. ఇవికాక దసరా, వినాయకచవితి, తదితర పండుగలప్పుడు రాజకీయ నాయకుల దగ్గర నుంచి వచ్చే మొత్తాలు కూడా వున్నాయి. సిబ్బంది స్టేషన్ నుంచి బయటకు రావాలంటే ఏదైనా పెద్ద గిరాకీ వుండాల్సిందే, లేకపోతే రారు. ఇటీవల ఒక ఫ్యాక్టరీ తరపున పొలం దగ్గర తగవు విషయంలో స్థానిక పోలీసులు అతిగా స్పందించడంతో పెద్ద రచ్చ జరిగింది. స్థానిక పోలీసులు ఆ ఫ్యాక్టరీ ప్రతినిధుల నుంచి భారీగా దండుకోవడమే కారణమంటున్నారు. దగదర్తి స్టేషనులో పని చేసే ఇద్దరు కానిస్టేబుళ్లు, ఒక అధికారి స్థానిక డాబా హోటల్‌కు ప్రతినిత్యం వచ్చి ఫ్రీగా తినిపోతారు. దగదర్తి పోలీస్ స్టేషన్‌లో న్యాయం దొరక్కపోగా అన్యాయం మాత్రం దొరుకుతుంది. జిల్లా ఎస్పీ గారు దగదర్తి పోలీస్‌స్టేషన్‌ను సంస్కరించాల్సిన అవసరం వుంది.

ఉత్తమ 'చెత్త' అవార్డులా?

సెప్టెంబరు 5తేది ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి సత్కరించే విధానం లోపభూయిష్టంగా వుంది. తమను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేయమని ఉపాధ్యాయులే దరఖాస్తు చేసుకోవడం బాగాలేదు. ఈ పద్ధతిలోనే పైరవీలు, డబ్బు ఇచ్చిన వారి

ప్రామాణికం లేదు

ఎంపికలు జరిగిపోతున్నాయి. వృత్తిపట్ల అంకితభావం, ధర్మనిరతి, వ్యక్తిగత క్రమశిక్షణ, నైతిక విలువల ఆచరణ, సామాజిక చైతన్యం, బోధనా పటిమ, బోధనేతర రంగాలు సాహిత్యం, సాంఘిక సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం వున్న వారిని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేయాలి. ఈ లక్షణాలున్న ఉపాధ్యాయులు చిన్నారులు, గ్రామస్తుల గుండెల్లో ముద్ర వేసుకొని వుంటారు. ఇటువంటి ఉపాధ్యాయుల్లో ఉత్తములను విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం, స్థానిక సంస్థల చేత ఎంపిక చేయించాలి. ఎంపిక ముందు రహస్య విచారణ చేసి అంతిమంగా ఉత్తములను ఎంపిక చేయాలి. అలా కాకుంటే డిఇఒ, డిప్యూటి

తొరవ 8వ పేజీలో



కృష్ణపట్నం పోర్టు వద్ద పోర్టు నిర్మాణ మ్యాప్‌ను పరిశీలిస్తున్న కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి. సర్వేపల్లి ఎమ్మెల్యే ఆదాల ప్రభాకరరెడ్డి, జిల్లా కలెక్టర్ బి.రాజశేఖర్ ప్రక్కనున్నారు.

వారు లేరు - వీరు రారు

ఉదయగిరి రాజకీయం ఇంతేనా?

ఉదయగిరిలో అధికారంలో వున్న కాంగ్రెస్ కార్యకర్తలు అంతర్గత కలహాల్లో, కాంట్రాక్టు పనుల కోసం పోటీలు పడుతుండగా తెలుగుదేశం పార్టీ, ఆ పార్టీ నాయకుడు కంభం విజయరామిరెడ్డి కనుమరుగయ్యారు. జిల్లాలోనే అత్యధిక మెజార్టీతో విజయం సాధించిన కాంగ్రెస్ నాయకుడు మేకపాటి చంద్రశేఖరరెడ్డి ఎన్నికల్లో ప్రజలకిచ్చిన వాగ్దానాల అమలు కోసం కసరత్తు చేస్తుండగా, ఆయన అనుచరగణం కాంట్రాక్టు పనుల కోసం పాకులాడుతూ ఆయన్ను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం కొనసాగిన తొమ్మిదేళ్లు ఇళ్లలో గోళ్లు గిల్లుకుంటూ కూర్చొన్న కాంగ్రెస్ చోటా నేతలు, మేకపాటి విజయంతో ఖద్దరు దుస్తులకు 'పని' కల్పించి కాంట్రాక్టు పనుల వేటలో నిమగ్నమయ్యారు. తెలుగుదేశం ప్రభుత్వ చివరి రోజుల్లో శాసనసభ్యుడు కంభం విజయరామిరెడ్డి తన కార్యకర్తలకు ప్రతిపాదించిన పలు పథకాలు ఎన్నికల కోడ్ అడ్డొచ్చి ఆగిపోవడంతో వాటిని రద్దు చేయించి తమకు కేటాయించాలని మండలాలు, గ్రామాలు వారీగా చోటా నేతలు బారులు తీరి మేకపాటిపై ఒత్తిడి తెస్తుండడంతో తప్పని పరిస్థితుల్లో పలు పనులు రద్దు చేయించి కాంగ్రెస్ కార్యకర్తల పరం చేస్తున్నారు. మేకపాటిని నిత్యం వెన్నంటి వుంటూ తప్పుడు సమాచారాలు అందిస్తూ కార్యకర్తలకు దూరం చేస్తున్నారనే ఆరోపణలు కూడా ఉదయగిరిలో బహిరంగంగానే విన్పిస్తున్నాయి. గ్రామాల్లో తెలుగుదేశం కార్యకర్తల, సానుభూతిపరుల ఆధీనంలో వున్న రేషన్‌షాపుల డీలర్లను సస్పెండ్‌తో పాటు గ్రామకార్యదర్శులను బదలీలు చేసే ప్రక్రియ పూర్తయింది. అలాగే టిడిపి ఆధ్వర్యంలో కేటాయించిన పక్కా గృహాలు రద్దుకు మేకపాటి సిఫార్సు చేసి కొత్త జాబితా సిద్ధం చేసియిచ్చినట్లు కూడా ఆరోపణలున్నాయి. నియోజక వర్గానికి సంబంధించి, జడ్పీ ఛైర్మన్ చెంచల బాబు యాదవ్, ఉదయగిరి ఎంపిపి షేక్ షబ్బీర్‌లు మాజీ సిఎం నేదురుమల్లి జనార్దనరెడ్డిలతో వున్న రాజకీయ సన్నిహిత స్నేహ సంబంధాలతో మేకపాటితో మమేకం కాలేక సతమతమవుతున్నట్లు సమాచారం. ఇటీవల జరిగిన జడ్పీ సమావేశంలో కూడా ఉదయగిరికి చెందిన ఛైర్మన్ చెంచలబాబుపై అదే ప్రాంతానికి చెందిన జడ్పీటీసి గురవారెడ్డి బహిరంగంగా ధ్వజమెత్తడం, దానికి శాసనసభ్యుడు

తొరవ 8వ పేజీలో

అక్కడ సమస్యల విల విల

బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పలు పాఠశాలలు సమస్యలతో సతమతమవుతున్నాయి. ఈ పాఠశాలలో చదువు చెబుతారే కానీ సౌకర్యాలు మాత్రం లేవు. బుచ్చి పట్టణంలోని బాలికల హైస్కూల్‌లో దాదాపుగా 400 మంది విద్యార్థినులు వున్నారు. కాని వీరికి నీటి సౌకర్యం లేదు. ఇటీవల సర్పంచ్ మల్లికార్జునరెడ్డి ఉచితంగా కొళాయి కనెక్షన్ ఇచ్చారు. దీంతో కొద్ది, గొప్పా నీళ్లు వచ్చేవి. దీన్ని కూడా చెడగొట్టి పెట్టాడు ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ మోహనరావు. ఈ స్కూలుకి మరుగుదొడ్లు, నీటి సౌకర్యాల కోసం 80వేలు జడ్పీ గ్రాంటు విడుదల చేసింది. ఆ ఎఇ పంచాయతీ కొళాయికి ఒక హార్స్‌పవర్ మోటారు పెట్టి 10 ట్యాపులు ఏర్పాటు చేశారు. దీంతో అసలు నీళ్లు అందక విద్యార్థినులు రోడ్డు మీదకు వస్తున్నారు. పూలబాయి బడిలో 200 మంది పిల్లలను 5 రూముల్లో కుక్కి చదువు చెపుతున్నారు. ఈ బడిలో లక్షణంగా వున్న లెట్రిన్ పగలగొట్టారు. కొత్తది కడతామని, వున్నది చెడగొట్టారు. లెట్రిన్లు లేకపోవడంతో టీచర్లు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇక పెనుబల్లి, కట్టుబడిపాళెం, కాగులపాడు, కనిసిరిపాళెం ప్రాంతాల్లోని పాఠశాలల్లో పిల్లలు కనీస వసతులు లేక అల్లాడుతున్నారు. పెనుబల్లిలో అయితే మహాఘోరం. 220మంది పిల్లలు ఒక చిన్న రూము, రెండు రేకుల గదులలో వుంటున్నారు. ఇంకొక గది పూర్తిగా శిథిలం కావడంతో దానికి తాళం వేసేశారు. ఇటీవల మండలంలో బిల్డింగ్ వసతి లేని పాఠశాలలు, అదనపు గది అవసరమైన ప్రాంతాలను

తొరవ 8వ పేజీలో

గనుల్లో అక్రమాల ఘనులు

గూడూరు డివిజన్‌లోని సైదాపురం మండలంలోని ఖనిజ సంపద ద్వారా ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి అధికార నిర్లక్ష్యం వల్ల గండి పడుతుంది. మైనింగ్ శాఖలో వున్న తాధికారులు ప్రభుత్వం నిర్ణయించిన పన్నుల వసూళ్ల లక్ష్యం వైపే దృష్టి నిలపడంతో గనుల శాఖలో జరిగే అక్రమాలను నియంత్రించలేక పోతున్నారు. సైదాపురం మండలంలోని

పట్టించుకోని ప్రభుత

కలిచేడు, చాగణం, అనంతమడుగు, తుమ్మల తలుపూరు, ఊటుకూరు, తిప్పిరెడ్డిపల్లె, గులించర్ల, తోచం, పెరుమాళ్లపాడు, లింగసముద్రం, తూర్పుపూండ్ల గ్రామాలలో ఖనిజ సంపద నిక్షిప్తమై వుంది. ప్రభుత్వం లీజుకిచ్చిన క్వారీల ద్వారా వసూలు కావాల్సిన శిస్తులు వగైరాలు వసూలు కాకపోగా మైనింగ్ శాఖ అనుమతి లేని భూముల్లో అక్రమ త్రవ్వకాలు జరుగుతున్నాయి. క్వార్ట్జ్‌లోని రకాలైన గ్రాన్యులర్, సెమిగ్లాస్, ఫల్స్‌ఫర్, గ్యాస్ క్వార్ట్జ్‌లోని రకాలైన పొటాష్, సోడాలు ఈ ప్రాంతంలో విస్తారంగా లభిస్తాయి. వీటికి యానాం, చెన్నై, రాణిపేటలతో పాటు ఇతర దేశాలలో మంచి గిరాకీ వుంది. పది టన్నుల క్వార్ట్జ్ 20వేలు పలుకుతుంది. సైదాపురం

తొరవ 8వ పేజీలో

ఉత్తరక్రియలు



సహన శీలి, అమృతమూర్తి, నిరంతరం తన వారి యొక్క శ్రేయస్సును కాంక్షించే మా అత్త

శ్రీమతి నువ్వుల సరోజనమ్మ గారు

(రాపూరు మాజీ శాసనసభ్యులు, స్వర్గీయ నువ్వుల వెంకటరత్నం నాయుడు గారి సతీమణి)

7.9.2004తేది భగవత్ సాన్నిధ్యానికి దివికేగారు. వారి మరణం మాకు తీరనిలోటు.

ఆమె ఆత్మకు చిరశాంతిని కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

ఉత్తరక్రియలు

23.09.2004తేది పొదలకూరురోడ్డు, **M.I.G.H-II** నందు గల వారి పాత స్వగృహమునందు జరుగును.

కావున బంధుమిత్రులకు తెలియజేయడమైనది.

కోడలు : **నువ్వుల మంజుల**

(W/o Late నువ్వుల వెంకట సత్యనారాయణ వరప్రసాద్ నాయుడు)

మనుమడు : **వెంకట కృష్ణ చైతన్య**

మనుమార్తె : **చందన, చేతన**

వెల్కాం టు నెల్లూరు

లాలు అండ్ కో పర్యటన

కేంద్ర రైల్వేశాఖ మంత్రి లాలు ప్రసాద్ యాదవ్ తన సతీమణి బీహార్ ముఖ్యమంత్రి రబ్రీదేవితో కలసి రేపు (17)తేది జిల్లాలో విస్తృతంగా పర్యటించ నున్నారు. రైల్వేశాఖ సహాయ మంత్రి ఆర్.వేలు, ఆరోగ్య శాఖ సహాయ మంత్రి పనబాకలక్ష్మి, చదువుల మంత్రి రాజ్య లక్ష్మమ్మలు, లాలూతో పాటు రైల్వేశాఖ ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక రైలులో పర్యటి స్తారు. 10 గంటలకు లాలూ, వెంకట గిరిలో ఆధునిక హంగులు సమకూర్చిన రైల్వేస్టేషన్‌ను ప్రారంభిస్తారు. 11 గంట లకు గూడూరులో రోడ్ ఓవర్ బ్రిడ్జికి శంకు స్థాపన చేస్తారు. గూడూరు - రేణిగుంట సెక్షన్‌లో పూర్తయిన డబ్లింగ్, విద్యుదీకరణ పనులకు ప్రారంభోత్సవం చేసి ఇక్కడ ఏర్పాటు చేసే బహిరంగ సభలో ప్రసంగిస్తారు. 12.45కు నెల్లూరు చేరుకొని రైల్వే అధికారులతో సమీక్ష సమావేశం జరిపి మంత్రి పనబాక లక్ష్మి ఇంటికి భోజనానికి వెళ్తారు. నాలుగు గంటల వరకు ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో విశ్రాంతి తీసుకొని బిట్రగుంట వెళ్తారు. ఇక్కడ కాంక్రీటు స్లీపర్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేసి బహిరంగ సభలో మాట్లాడి ప్రత్యేక రైలులో చెన్నై బయలుదేరి వెళ్తారు.

లాలూ పర్యటనను పురస్కరించు కొని వెంకటగిరి, గూడూరు, నెల్లూరు, బిట్రగుంటల్లో విస్తృత ఏర్పాట్లు, స్వాగత సత్కారాలలో రైల్వే అధికారులు మునిగి తేలుతున్నారు.

ఓటర్ల జాబితా సవరణ

ప్రత్యేక సంక్షిప్త ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం జిల్లాలో మొద లయ్యింది. ఈ కార్యక్రమం అక్టోబరు 15తేది వరకు జరుగుతుంది. జనవరి 2005 నాటికి 18 సంవత్సరాలు నిండే వారు ఓటర్ల జాబితాలో తమ పేరు నమోదు చేసుకోను అర్హులు. చనిపోయిన, ఊరు వదలిపోయిన వారి పేర్లను ఈ సవరణలో తొలగిస్తారు. ఒకే నియోజక వర్గంలోని ఒక పోలింగ్ కేంద్రం నుంచి మరో పోలింగ్ కేంద్రానికి పేరు మార్చు కొనే వసతి వుంది. ఓటరు నమోదు దరఖాస్తు ఫారం నెం.6, తొలగిం చేందుకు నెం.7, పేరు సవరణకు నెం.8, ఒక పోలింగ్ కేంద్రం నుంచి మరో పోలింగ్ కేంద్రానికి పేరు మార్చను నెం.8ఏ ఫారాలను పూర్తిచేసి ఎమ్మార్వో, పోలింగ్ కేంద్రం రిసిగ్నైజ్డ్ అధికారి, గ్రామ కార్యదర్శి లేదా దగ్గరలోని పోస్టా ఫీసులో ఇవ్వవచ్చు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోమంటున్నారు జాయింట్ కలెక్టర్ శ్రీధర్ గారు.

కాని ఎమ్మార్వో కార్యాలయాల్లో ఓటర్ల జాబితాలు పొరపాటున కూడా పరిశీలనకు అందుబాటులో పెట్టరు రెవిన్యూ సిబ్బంది. దీనివల్లే జాబితాలు గందరగోళంగా వుంటున్నాయి సార్!

రవి వసంతం ప్రారంభోత్సవం

వెంకటాచలం మండలం కాకు టూరులో వసంతలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ నిర్మింప తలపెట్టిన రవివసంతం కేంద్రం మానసిక వికలాంగుల పాలిట ఒక మాన వతా నిలయమని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ సహాయ మంత్రి పనబాకలక్ష్మి చెప్పారు. 14తేది కాకుటూరులోని డాక్టర్ రవికుమార్ నగర్‌లో రవి వసంతం, ఆత్మీయ, ఆలంబన, శక్తి కేంద్రాల నిర్మా ణానికి శంకుస్థాపన చేశారు. పేద ప్రజ లకు ఉచిత వైద్య సేవలందించే నూరు పడకల 'సంజీవని' వైద్యశాలకు రాపూరు ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి పనబాకలక్ష్మి మాట్లాడుతూ ప్రతి పురుషుడి విజయం వెనుక ఒక స్త్రీ వుంటుందంటారని, కానీ వసంతలక్ష్మి ప్రతి విజయం వెనుక డాక్టర్ రవికుమార్ వున్నారని చెప్పారు. దేశంలోని మరే జిల్లాలోను మన జిల్లాలో వున్నన్ని స్వచ్ఛంద సంస్థలు లేవన్నారు. రాపూరు ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ మానసిక వికలాంగులు, వృద్ధులు, మహిళల కోసం వసంతలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ పెద్ద ప్రాజెక్టును తన నియోజక వర్గ పరిధిలో మొదలు పెట్టడం ఆనందంగా వుందన్నారు. నెల్లూరు ఎమ్మెల్యే వివేకానందరెడ్డి, సర్వేపల్లి ఎమ్మెల్యే ఆదాల ప్రభాకర్‌రెడ్డి కొన్నేళ్లుగా ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తున్న రవికుమార్ దంపతులను అభినందిం చారు. మాజీ ఎమ్మెల్యే జె.కె.రెడ్డి, రత్నం విద్యా సంస్థల అధినేత కెవి రత్నం, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు సిహెచ్ పద్మనాభరెడ్డి, డాక్టర్ రవి, వసంతలక్ష్మి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బృహత్తర ప్రాజెక్టు నిర్మాణానికి పూనుకొన్న డాక్టర్ రవి, వసంతలక్ష్మిలు ఈ పనిలో కృతకృత్యులవ్వాలని మన సారా కోరుకొంటున్నాం.

తుర్లపాటికి సన్మానం

రాష్ట్రంలో పేరుగాంచిన పాత్రో యుడు, పద్మశ్రీ డాక్టర్ తుర్లపాటి కుటుం బరావును లయన్స్ క్లబ్ ఆఫ్ నెల్లూరు పినాకిని 17తేది సన్మానిస్తుంది. సంత పేట ఓబయ్య బడిలో ఈ కార్యక్రమం జరుగుతుంది.

కథా సంకలనం ఆవిష్కరణ

ప్రముఖ రచయిత్రి వి.ప్రతిమ వ్రాసిన కథల సంకలనం 'పక్షి' ఆవిష్క రణ కార్యక్రమం 19తేది నాయుడుపేట డిఎస్ఆర్ కళ్యాణ మండపంలో జరుగు తుంది. సభకు ప్రముఖ సాహితీ విమర్శ కులు రాచపాళెం చంద్రశేఖరరెడ్డి అధ్యక్షత వహిస్తారు. తొలిప్రతిని మధురాంతకం నాగభూషణమ్మ ఆవిష్కరించగా, డాక్టర్ వి.ఆనందమూర్తి స్వీకరిస్తారు. కథా రచ యిత సింగమనేని నారాయణ సంపుటిని సమీక్షిస్తారు. స్త్రీవాద రచయిత్రి పి.సత్య వతి, విమర్శకుడు అద్దేపల్లి రామ్మో హనరావు, వల్లంపాటి వెంకటసుబ్బయ్య ఈ కార్యక్రమంలో మాట్లాడుతారు. ఈ సందర్భంగా వర్తమాన తెలుగు కథపై ఇష్టాగోష్టి ఏర్పాటు చేస్తున్నారు. దీన్ని పాపినేని శివశంకర్ ప్రారంభిస్తారు. రాష్ట్రంలో పేరుగాంచిన రచయితలంతా దీన్లో పాల్గొంటారు. సాహిత్యాభిమానులు తప్పనిసరిగా హాజర్వాల్సిన కార్యక్రమ మిది.

శ్రీనివాస న్యూరో స్పెషాలిటి హాస్పిటల్

గత రెండేళ్లుగా సండే మార్కెట్ దగ్గర శ్రీనివాస్ న్యూరో స్పెషాలిటి హాస్పి టల్ అండ్ సరస్వతి స్కానింగ్ సెంటర్ నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందిన డాక్టర్ దంపతులు శ్రీనివాసులురెడ్డి, సరస్వతిలు తమ హాస్పిటల్‌ను నూతన భవనంలోకి మార్చారు. 12తేది పొగతోట లోని వెంకటరమణ హోటల్ వీధిలోనికి మార్చిన ఈ హాస్పిటల్‌ను ఎస్పీ శివధర్ రెడ్డి ప్రారంభించారు.

జర్నలిస్టులను సన్మానించిన లయన్స్

లయన్స్ క్లబ్ ఆఫ్ నెల్లూరు - ప్రేమ, ఇంపార్టు, సామ్రాట్, రైస్ క్లబ్బులు సంయుక్తంగా జర్నలిస్ట్ డే పురస్క రించుకొని 12తేది ఐదుగురు జర్నలిస్టు లను సన్మానించాయి. సోమిశెట్టి వారి కళ్యాణ మండపంలో జరిగిన ఈ కార్య క్రమంలో అల్లూరు రహీం(జమీన్‌రైతు), నాగేంద్రసింగ్(వార్త), మల్లికార్జున (ఆంధ్రప్రభ), భీము (ఎసిఎన్), కోటేశ్వర రావు (చైతన్యప్రభ)లను లయన్స్ క్లబ్‌ల నిర్వాహకులు ఎస్వీ కృష్ణయ్య, ఎవిఎస్ గుప్త, ప్రభాకర్, సుజీవన, మధు, మల్లికా ర్జున, కెవి సరోజిని, రమణయ్య, భాగ్యశ్రీ, సతీష్‌కుమార్‌లు సన్మానించారు. ఈ సభలోనే ఎల్ఐసి మార్కెటింగ్ మేనేజర్ పి.సుబ్బరామిరెడ్డిని కూడా సత్కరించారు.



వెంకటాచలం మండలం కాకుటూరులో వసంతలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ నేతృత్వంలో నిర్మితమవుతున్న రవివసంతం కేంద్రం శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి పనబాకలక్ష్మి, ఎమ్మెల్యేలు వివేక, రామనారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జెకెరెడ్డి, వసంతలక్ష్మి, డాక్టర్ రవి, అరుణమ్మ తదితరులు.

న్యాయవాది మరణం

గూడూరులో ప్రముఖ సివిల్ న్యాయవాది మామిడిపూడి దశరథ రామయ్య (76), 10తేది మరణించారు. జాతీయంగా అంతర్జాతీయంగా పేరుగాం చిన మామిడిపూడి వెంకటరంగయ్య, మెగసెసే అవార్డు గ్రహీత శాంతాసిన్హా, పాత తరం ప్రముఖ డాక్టర్ కొండూరు రామకృష్ణమూర్తి, దశరథరామయ్యకు దగ్గర బంధువులు. ఆత్మీయుని కోల్పో యిన ఈయన కుటుంబీకులకు మా సానుభూతి.

పనబాక

2వ పేజీ కొరవ

మంత్రికి స్వాగతం చెప్పాలని కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపు లిప్పించారు కూడా. లాలు ప్రసాద్ యాదవ్, మన్మోహన్ సింగ్ మంత్రివర్గంలో సభ్యుడే కాని; కాంగ్రెస్ వాది కాదు. ఆర్జేడి పార్టీ నేతకు కాంగ్రెస్ స్వాగతం కొంచెం ఎబ్బెట్టు కల్గించే విషయం. కానీ పనబాక మాట కాదనలేక ఆ ప్రకటన చేసినట్లున్నాడు శేషారెడ్డి గారు.

ముఖ్యమంత్రి పర్యటన రద్దు, కేంద్ర మంత్రి పర్యటన నిర్వహణల ద్వారా జిల్లాలో తన రాజకీయ ప్రాబ ల్యాన్ని ప్రభలంగానే నిరూపిస్తున్నారు పనబాక లక్ష్మి గారు. అటు జిల్లా మంత్రి రాజ్యలక్ష్మమ్మ గారు కాని; ఇటు తతిమా ఎమ్మెల్యేలు కానీ ఈ పరిణామాలను చూస్తూ వుండి పోవడం తప్ప చేయ గల్గింది ఏదీ లేని పరిస్థితి కల్పించారామె. జిల్లా రాజకీయాలలో ఇదొక గుర్తించ దగిన పరిణామమే. దీని తదుపరి ప్రభా వాలు ఎట్లా వుంటాయి అన్నది ఇప్పు డప్పుడే చెప్పలేము; ఓపికగా ఎదురు చూడవల్సిందే.

సిద్ధిపేట

మొదటి పేజీ కొరవ

అనుకూలతలున్నప్పుడే సిద్ధిపేటలో మొన్న టిఆర్ఎస్‌కు వచ్చిన మెజారిటీ 15వేల ఓట్లు. ఇప్పుడు ఆ అనుకూ లతలు లేవు. పైగా టిఆర్ఎస్‌లోనే లుక లుకలున్నాయి. కెసిఆర్ తన మేనల్లుడిని తన వారసుడిగా పెట్టడం పట్ల ఆ పార్టీ కార్యకర్తలలోనే కాక; ఆయన కుటుంబంలో కూడా వ్యతిరేకత వుంది. హరీశ్వర్ ఓటమికి వారి సహకారం కూడా వుంటుంది.

ఈ పరిస్థితులన్నిటినీ తనకు అను కూలంగా మలచుకోవడానికి చంద్రబాబు చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తే టిఆర్ఎస్ పార్టీకి, చంద్రశేఖరరావుకు సిద్ధిపేటలో రాజకీయ సమాధి తప్పక బోవచ్చు. ఇక్కడ ఓటమి అంటే ఆయన రాజ కీయానికి చరమాంకం పడినట్లే లెక్క. తన స్వంత నియోజక వర్గంలో, తన స్వంత అల్లుడి ఓటమి అంటే తన ఓటమి క్రిందనే భావిస్తారు కదా? నైతి కంగా తాను దెబ్బతినడమే కాకుండా ప్రత్యేక తెలంగాణా నినాదం కూడా బలహీనపడే ప్రమాదం వుంది. అందువల్ల ఇక్కడ ఎట్టైనా గెలవాలని కెసిఆర్, ఎట్టైనా ఓడించాలని చంద్రబాబు, కాం గ్రెస్ నేతలు శక్తివంచన లేకుండా ప్రయ త్నిస్తున్నారు.

అన్నీ ప్రముఖ కంపెనీల మందులు లభించును
వివేకా మెడికల్స్
పాగతోట, నెల్లూరు
ఫోన్స్: 2327691

NOTICE

IN THE COURT OF SENIOR CIVIL JUDGE, GUDUR

IA 279/2004 :: OS 49/2002

M/s Sujatha Associates Rep. by its partners 1. Smt Muli Sujatha Reddy 2. Enamala Mallikarjuna Reddy 3. Enamala Ranga Reddy... Petitioners / Plaintiffs

Vs

1).K.Sreenivasa Kumari, 2).K.Siddhartha, 3).K.L.Srujana... Respondents

All are R/o Q.No:1024, PHC-II Sriharikota

To, R1 1.K.Sreenivasa Kumari, W/o Samba Sivaiah

R2 2.K.Siddhartha. S/o Sambasivaiah

R3 3.K.L.Srujana, D/o Sambasivaiah

All R1 to R3 are R/o 1024, PHC-II Sriharikota, Sullurpet Mandal, Nellore Dist.

Where as the above petitioners filed the above petition for adding you as Defendends 35 to 35. The above IA notice is posted for your notice. If you have got any objection you shall appear before the above named court on 1.10.2004 at 10.30AM failing which the matter will be decided exparte in your absence.

C.Dayakar,
S.Sreeramulu Yadav,
K.Dharma Prasad,
Advocates, Sullurpet

ది నెల్లూరు కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్


నెం.2319, 16/1245, గాంధీనగర్, నెల్లూరు. ఫోన్: 2326536

ప్రకటన తేది: 11.9.2004

ది నెల్లూరు కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు, నెల్లూరు సభ్యులు తమ పేరు ధనముపై తే31.3.2001ది వరకు పంపకము కాబడి నిల్వ యున్న డివిడెండును తే25.9.2004ది లోగా వాపసు తీసుకోవలసినదిగా కోరడమైనది. అట్లు వాపసు పొందని యెడల బ్యాంకు నిబంధనల ప్రకారము 3సం॥ పైబడి చెల్లింపు కాని డివిడెండును బ్యాంకు క్లైమనిధి ఖాతాకు మార్పు చేయబడునని తెలుపడమైనది

బి.వాసుమంతరావు
కార్యదర్శి I/C

జి.సి.యస్.అమరనాథ్,
బి.కాం., బి.యల్.,
అధ్యక్షులు



కొణిదల రామలింగారెడ్డి గారు
రిటైర్డ్ హెడ్మాస్టర్,
వి.ఆర్. హైస్కూల్, నెల్లూరు

... అశ్రునివాళి

అన్నదాత, విద్యాదాత

శ్రీ కొణిదల రామలింగారెడ్డిగారు

తె04.09.2004దిన పరమపదించారు. వారి ఆత్మకు ఆ భగవంతుని సన్నిధిలో శాంతి చేకూరాలని ఆశిస్తూ...

వీరాల రమణయ్య, రిటైర్డ్ టీచర్,
వవ్వేరుపాడు, ముత్తరెడ్డిపాళెం

దినదిన గండం

మొదటి పేజీ తరువాయి

దొరుకుతుందేమోనని ప్రయత్నించు కోవడం. తమ పిఎలే తమను జాలిగొల్పే చూపులు చూస్తుండడం టిఆర్ఎస్ మంత్రులు తట్టుకోలేక పోతున్నారు.

టిఆర్ఎస్ మంత్రులలో ఒక్కొక్కరు ఒక్కొక్క రకం రాజకీయ బాధితులు. సంతోష్‌రెడ్డి కాంగ్రెస్‌లో పేరున్న నాయకుడు. కాని విజయ భాస్కరరెడ్డితో పొసగక బయటకు వెళ్లి, రాజకీయ అజ్ఞాతం అనుభవించి, ఇన్నాళ్లకు టిఆర్ఎస్ పుణ్యమా అని తెరమీదకు వచ్చాడు. విజయరామారావు తెలుగుదేశం నేత చంద్రబాబు బాధితుడు. ఎమ్మెల్యేగా గెల్చిన తర్వాత చంద్రబాబుతో పేచీ రావడంతో పూర్తిగా తెరమరుగై ఇన్నాళ్లకు వెలుగులోకి వచ్చాడు. చంద్రశేఖరరావు మాజీ హోంమంత్రి దేవేంద్రగౌడ్ బాధితుడు. గౌడ్ పెట్టే బాధలు భరించలేక పార్టీ వదలిపెట్టి, దిక్కు దివానం లేక పడి వున్నప్పుడు టీఆర్ఎస్ కాపాడింది. నాయని నరసింహారెడ్డి సంగతి తెలిసిందే. ఆయన తిరగని గడప లేదు; చేరని పార్టీ లేదు. దశాబ్దాల ఎదురు చూపుల తర్వాత లభించిన ఏకైక మంత్రిత్వ అవకాశం ఇది. ఇప్పుడు ఈ మంత్రిత్వం పోతే తమకు మళ్లీ రాజకీయ అరణ్యవాసమే గతి అన్న నిజం తెలిసిన వారు కావడంతో - దిగులు పడిపోతున్నారు పాపం. మంత్రిత్వం నిలబెట్టుకోవడం, వూడగొట్టుకోవడం వారి చేతిలో లేక పోవడం ఇంకా బాధించే అంశం.

పాపం రోశయ్య

మొదటి పేజీ తరువాయి

చాలా ఏళ్ల క్రితం కట్టుకున్న ఇల్లు అది. తతిమా మంత్రులందరూ బంజారా హిల్స్‌లోని మంత్రుల కాలనీలో చేరిపోయారు. అది పోలీసు పహారాలో వుండే ప్రాంతం. అక్కడ ధర్నాలు, ఆందోళనలు నిషిద్ధం. రోశయ్య ఇల్లు వుండేది జనవాసం మధ్య. దానితో ఎవరు ఏ ధర్నా చేయాలనుకున్నా నేరుగా ఆయన ఇంటికి వచ్చేస్తున్నారు. స్కాలర్‌షిప్పులు, మహిళా సంక్షేమం వంటి సంబంధం లేని అంశాలపై కూడా తన ఇంటి ముందు ధర్నాలు జరుగుతుండడంతో ఆయన పడుతున్న బాధ అంతా ఇంతా కాదు. ఒక్కొక్కసారి, నిద్రమంచం నుంచే నేరుగా బయటకు వచ్చి, ఆందోళనకారులకు ఏదో ఒకరకంగా సర్ది చెప్పి పంపవలసి వస్తున్నది.

వీటన్నిటికంటే రోశయ్య గారికి అధికంగా విసుగు కల్గిస్తున్న అంశం - రాజశేఖరరెడ్డి వాగ్దానాలు. ఎన్నికల ప్రచారంలో చేసిన వాగ్దానాలకే డబ్బు సర్దలేక తంటాలు పడుతుంటే; వారం వారం పల్లెబాటకు వెళ్లినప్పుడల్లా వందల కోట్ల రూపాయల ఖర్చు అయ్యే హామీలు ఇచ్చేసి వస్తున్నారు ముఖ్యమంత్రి. సంబంధిత వ్యక్తులు, సంస్థలు ఆ కాగితాలు పట్టుకుని వస్తుండడంతో దులపర పోవడం రోశయ్య పనిగా వుంది. అవి అమలు చేయడం కుదరదు అని చెప్పడానికి లేదు - వాగ్దానం చేసింది ముఖ్యమంత్రి కాబట్టి; అమలు చేయడానికి ఆర్థిక శాఖలో వసతి లేదు. మధ్యలో నలిగి పోతున్నారాయన. ఎవరైనా [illegible] అంతరంగికంగా అడుక్కున్న కలిస్తే చాలు - కడుపులోని ఆవేదన అంతా వెళ్లగక్కి, ఉపశమనం పొందుతున్నారు. అయ్యో పాపం రోశయ్య.

దినపత్రికలు

2వ పేజీ తరువాయి


వ్యతిరేక భావాలను ప్రచారం చేస్తున్నాయా అన్పిస్తున్నది పరిస్థితి చూస్తుంటే. ఆంధ్రజ్యోతి దినపత్రిక అయితే ఈ విషయంలో అందరికంటే ముందు మిగులుతున్నది. దాదాపుగా ప్రతి రోజు ఏదో ఒక సంచలనాత్మక వార్తను ప్రచురిస్తున్నారు వారు. ప్రతి ప్రభుత్వ నిర్ణయాన్నీ విపులంగా సమీక్షిస్తున్నారు. ప్రభుత్వ నేతలను ప్రజల ముందు దోషులుగా నిలబెడుతున్నారు. సాధారణంగా అయితే ఇటువంటి ప్రభుత్వ వ్యతిరేక వార్తల విషయంలో ఈనాడు ముందు మిగలాలి. కానీ రామోజీరావు గారు అంత తొందర పడడం లేదు. కొత్త ప్రభుత్వానికి కొంత గడువు ఇవ్వాలన్న నిగ్రహం పాటిస్తున్నట్లున్నారాయన. ఆ కొరతను ఆంధ్రజ్యోతి తీరుస్తున్నది.

వార్త దినపత్రిక యాజమాన్యం కాంగ్రెస్ పక్షపాతుల క్రింద లెక్క. ఆ సాకు చూపించే ఆ పత్రిక యజమాని గిరీష్ సంఘి రాజ్యసభ సభ్యత్వం పొందారు. ఆయన పరిశ్రమలలో బాలకార్మికుల సమస్య ఉత్పన్నమైనప్పుడు రాజశేఖరరెడ్డి గారు రక్షణ కవచం వలె నిలిచారు. వారి భవన నిర్మాణాలు వంటి వాటిలోనూ ప్రభుత్వ సహకారం పుష్కలంగా అందుతున్నది. ప్రభుత్వం నుంచి ఇంత సహాయం పొందుతున్నప్పటికీ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడంలో మాత్రం పూర్తిగా విఫలమౌతున్నది ఆ పత్రిక. వ్యాపార పోటీ వల్ల కాబోలు వారు సైతం ఏదో ఒక రూపంలో రాజశేఖరరెడ్డిని విమర్శించక తప్పడం లేదు. ఆ కోణంలో వార్తలు ప్రచురించకా తప్పడం లేదు. డెక్కన్ క్రానికల్ పత్రిక కూడా అంతే. దాని యజమానులు కాంగ్రెస్‌వాదులే;కానీ రాజశేఖరరెడ్డి ప్రత్యర్థి అయిన మైసూరారెడ్డితో వారికున్న సాహచర్యం వార్తల మీద స్పష్టంగా ప్రతిఫలిస్తున్నది.

ఇట్లా అన్ని పత్రికలు కట్టకట్టుకుని ప్రభుత్వాన్ని ఏకిపారేయడం నిజంగా విచారించదగిన విషయం. ప్రభుత్వ వాదన ఏమిటో తెలుసుకునే అవకాశం కూడా ప్రజలకు కల్పించడం లేదు ఈ పత్రికలు. ముఖ్యమంత్రి పేషీలో పిఆర్ఓలుగా వున్న వారి పట్ల వృత్తిపరమైన ఈర్ష్యాద్వేషాలతో కూడా ఒకరిద్దరు కీలక సంపాదకులు ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెడుతూ వార్తలు వ్రాస్తున్నారని చెప్తున్నారు. గత పదేళ్ల కాలంలో మన దినపత్రికలు ఇంత చురుకుగా వ్యవహరించడం ఎప్పుడూ చూడలేదు.

జరుగుతున్న ఈ ప్రమాదాన్ని ముఖ్యమంత్రి గమనించినట్లు లేదు. దానివల్ల కలిగే ప్రమాదాలను అర్థం చేసుకున్నట్లు లేదు. ఈ అవగాహనా రాహిత్యం వల్ల ఆయన ఒక్కడే కాదు, మొత్తం పార్టీ చాలా పెద్ద మూల్యమే చెల్లించవలసి వస్తుందన్నది నిజం. ప్రజలలో ఒకసారి ప్రభుత్వం పట్ల, పార్టీ పట్ల అనుమానాలు పొడసూపితే వాటిని తొలగించడం సులభం కాదు.

చతుర్థ వర్థంతి



కీ॥శే॥ శ్రీ జక్కా రంగారెడ్డి

(మరణం-18.09.2000)

మహనీయుని దివ్యస్మృతికి మా భాష్పాంజలి.

జక్కా కామేశ్వరమ్మ (భార్య)

కుమారులు

జక్కా రాధాకృష్ణారెడ్డి

జక్కా కోదండరామిరెడ్డి

జక్కా శ్రీనివాసులురెడ్డి

జక్కా శివనారాయణరెడ్డి

మరియు

కుటుంబసభ్యులు

జిల్లేడు అనర్థం

ఎ.రమణయ్య కలువాయి

* ఇంటి స్థలం, ముఖ ద్వారం తూర్పు ఉంది. ఇంటికి మూడు ద్వారాలు న్నాయి. వివరించండి?

ఇల్లు మొత్తం 68 డిగ్రీలలో వుంది. మూడు ద్వారాలు ముప్పు - లిట్రిన్, ట్యాంకు వేర్వేరుగా కట్టుకోవాలి. ఒకసారి వాస్తు చూపించండి.

బి.హనుమాన్‌సింగ్ మదనపల్లె

* లాట్రిన్ 'పిట్' వాయువ్యంలో వుంతకూడదని రాశారు. దక్షిణం నుంచి ఉత్తరానికి పోతున్నది. ఖాళీ స్థలంలో చెట్లు వున్నవి?

మీరు ప్లాను పంపలేదు. ఇల్లు తూర్పు ముఖమో, పశ్చిమాభిముఖమో కూడా రాయలేదు. వాయువ్యం అగాధమైతే మానసిక ఒత్తిడులు అధికమౌతాయి. ఒకసారి చూపించడం మంచిది.

వాసు సందేహాలు-సమాధానాలు

ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి

ఫోన్ : 2338159

4వ వీధి, గాయత్రినగర్,
ఎ.కె.నగర్ పోస్టు, నెల్లూరు - 4

వి.బి.రెడ్డి నెల్లూరు

* ఇంటికి పడమర స్థలం ఎక్కువగా వుంది. 2అంకణాల గది నిర్మించాము. వాయువ్యంలో తలుపు వుంది. ఇలా వుండవచ్చునా?

ఎం.లీలావతి తురిమెర్ల

* ఇంట్లో తెల్లజిల్లేడు పెంచుకోవచ్చా? దాని వివరాలు రాయండి?

ఇంట్లో ముంగిట, వెనుక వైపు ఎక్కడా తెల్లజిల్లేడు కానీ, జిల్లేడు కాని పెంచకూడదు. అందువల్ల క్షుద్రశక్తులు ఇంటిని ఆవహిస్తాయి.

టి.కిరణ్ నెల్లూరు

* ఇంటికి దక్షిణ నైరుతిలో అంగడి వుంది. వ్యాపారం జరగడం లేదు. అప్పులు తీరడం లేదు.

మీ కొట్లో సిట్టింగ్ దేవుడి పటాలూ మార్చాలి. గల్లా పెట్టె దిశ కూడా మార్చడం మంచిది.

కె.శ్రీనివాసులు నెల్లూరు


* నైరుతిలో ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణం కుదరదు - మరే దిక్కున పెట్టాలి?

నైరుతిలో కుదరనప్పుడు పశ్చిమ, దక్షిణ ఉచ్ఛస్థానాల్లో నిర్మించుకోవచ్చు. అయితే యాంగిల్(కోణం) చూస్తే గానీ చెప్పలేం.

వీరు రారు

5వ పేజీ కొరవ

చంద్రశేఖరరెడ్డి వంతపాడడం వారి మధ్య చెడిన సంబంధాలను గుర్తుకు తెచ్చాయి. ఎన్నికలు ముగిసి కాంగ్రెసి అభ్యర్థి మేకపాటి చేతిలో పరాజయం చెందిన కంభం విజయరామిరెడ్డి ఉదయగిరిలో ఇప్పటి వరకు పార్టీ పరంగా ఒక్క సమావేశం కూడా నిర్వహించడం గాని, కార్యకర్తలకు



నవయుగం పత్రిక ఎడిటర్ స్వర్గీయ కృష్ణమూర్తి మనుమరాలు, జానకిరామ్ కుమార్తె హరిత, రాజేష్‌ల వివాహం ఆగస్టు 27తేది స్టోన్‌హౌస్‌పేటలోని ఎస్‌బిఎస్ కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది.

ఇంటికి రోడ్డు ఎటువైపున వుందో మీరు రాయలేదు. నైరుతిలో గది నిర్మాణంలో దోషం లేదు. అయితే వాయువ్య ద్వారాలు వుండకూడదు. ఉత్తరంలో స్పష్టత, ప్లాను లేకపోతే జవాబివ్వడం కష్టం.

పి.రామచంద్రరావు నెల్లూరు

* హాలులో డైనింగ్, డ్రెస్సింగ్ టేబుల్స్ ఎక్కడ వుండాలి. ముఖ ద్వారాని కెదురుగా అద్దం గానీ, ఫోటో వుండాలా?

డైనింగ్ పంటింటికి ప్రక్కన టేబుల్ తూర్పు తిరిగి వుండాలి. డ్రెస్సింగ్ టేబుల్ గదిలో పశ్చిమం, దక్షిణాల గోడలకు ఆనుకొని వుండాలి.

కన్పించడం గాని జరగలేదు. జిల్లాలో, రాజధానిలో జరిగే పార్టీ కార్యక్రమాలకు హాజరు వేసుకొంటూ, నియోజకవర్గ రాజకీయాలపై బేజారుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు పార్టీ కార్యకర్తల నుంచి వ్యక్తమవుతున్నాయి.

ట్రాఫిక్ చిక్కుల్లో బుచ్చి బస్టాండు

బుచ్చిరెడ్డిపాళెం బస్టాండు ట్రాఫిక్ చిక్కుల్లో అల్లాడుతుంది. నెల్లూరు - ముంబాయి రోడ్డు కూడలిలో సాయంకాలం నాలుగు నుంచి ఎనిమిది వరకు ఉదయం 10 నుంచి 12 వరకు కాలు తీసి కాలుపెట్టాలన్నా, వాహనాల మీద పోవాలన్నా గగనమై పోతుంది. ఈ ప్రాంతంలో ట్రాఫిక్ అంతరాయానికి ఆటోలు, ప్రైవేటు బస్సులు కారణమని చెప్పవచ్చు. ఎందుకంటే బుచ్చి - చెన్నూరు రోడ్డు వెడల్పు 32 అడుగులు, నెల్లూరు - ముంబాయిరోడ్డు 64 అడుగులు వెడల్పు వుంటుంది. బుచ్చి - చెన్నూరు రోడ్డులో ఐదు అడుగులు పాపు యజమానులు ఆక్రమించుకోగా, మరో ఐదు అడుగులు ఆటోలు, ప్రయాణీకులతో నిండిపోతుంది. ఈ విధంగా బుచ్చి - చెన్నూరు రోడ్డు ఇరువైపులా ఇదే పరిస్థితి. ఆటోలు, ప్రైవేటు బస్సులు గంటల కొద్దీ నిలుపుతుండడంతో అటు పాదచారులకు, ఇటు వాహన చోదకులకు ఇబ్బందికరంగా మారుతుంది. ఇదే ప్రాంతంలో ప్రతిరోజూ పార్శిల్ లారీ, గిరిజా హాలు దగ్గర క్రాంతి ట్రాన్స్‌పోర్టు లారీ, షాపుల ముందు వాహనాలు ట్రాఫిక్‌కి సగం అంతరాయమని చెప్పవచ్చు. ఈ రెండు లారీలు ప్రతి అంగడి దగ్గర ఆపి సరుకులు దించుతాయి. దీంతో ఆయా ప్రాంతాలలో తరచూ ట్రాఫిక్‌కు అంతరాయం కల్గుతుంది. ఇక నెల్లూరు - ముంబాయి రోడ్డులోని ఆర్టీసి బస్టాండును మినాక్షి సర్వీసులు ఆక్రమించేస్తాయి. ఆత్మకూరు బస్సులు రోడ్డు మీద ఆపేస్తుండడంతో ఇటు బుచ్చి ఊళ్లో నుంచి వచ్చే వాహనాలు, నెల్లూరు, ఆత్మకూరు నుంచి వచ్చే వాహనాలు రోడ్డు మీద ఆగిపోతుండడంతో ఈ ప్రాంతంలో నిత్యం ట్రాఫిక్ నిలచిపోతుంది. మినాక్షి సర్వీసులను మసీదు అవతల నిలిపేపక్షంలో ఈ ప్రాంతంలో ట్రాఫిక్ అంతరాయాన్ని నివారించవచ్చు. ఈ పనిచేసే దమ్ము, ధైర్యం వున్న పోలీసు అధికారులు బుచ్చిలో కరువయ్యారు. ఇక ట్రాఫిక్ నియంత్రణలో పోలీసు పాత్ర నామమాత్రం. ఎందుకంటే ఈ పనిచేయను ఒక్క కానిస్టేబుల్ మాత్రమే వుంటాడు. ప్రజలు కూడా ట్రాఫిక్ అంతరాయానికి సగం బాధ్యులు. వాహనాలను ఒక క్రమ పద్ధతిలో పెట్టుకుంటే పోలీసులకి సహకరించిన వారవుతారు. మనకెందుకులే అనుకుంటే ప్రతిరోజూ ఏదో ఒక గొడవ, ప్రమాదాలకు గురికావాల్సి వస్తుంది. కొత్త సిఐ గారు వచ్చారే గానీ ఒక్క రోజు కూడా ట్రాఫిక్ కాని, ఇతరత్రా సమస్యల మీద స్పందించిన దాఖలాలు లేవు. ఇకనైనా సిఐ గారు ట్రాఫిక్‌ను పూర్తి స్థాయిలో క్రమబద్ధీకరించాల్సిన అవసరం వుంది.

చెత్త అవార్డులా?

5వ పేజీ కొరవ

డిఇఓల తాబేదార్లు, వారికి బ్రోకర్లుగా వ్యవహరించేవారు. ఇంట్లో వీరికి పని మనుషులుగా వుపయోగపడే వారిని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యి అవార్డుల గౌరవం పొగొడుతున్నారు.

అక్రమాల ఘనులు

5వ పేజీ కొరవ

మండలం నుంచి రోజూ 30 లారీల్లో ఈ ఖనిజాన్ని రెవెన్యూ భూములలో త్రవ్వకాలు జరిపి తరలిస్తున్నారు. అనుమతిచ్చిన భూముల్లోని ఫల్‌ఫర్ ఖనిజం టన్నుకు 17రూపాయలు, క్వార్ట్జ్ టన్నుకు 15 రూపాయలు రాయల్టీ వంతున ప్రభుత్వానికి చెల్లించాల్సి వుంది. కాని ఎటువంటి రాయల్టీని ప్రభుత్వానికి కట్టకుండా రెవెన్యూ సిబ్బందికి లంచాలు ముట్టజెప్పి తరలిస్తున్నారు. కొందరు వ్యాపారులు గనుల యజమానుల వద్ద నుంచి పర్మిట్లు కొని వారికిష్టమొచ్చిన ప్రాంతాల నుంచి రెవెన్యూ అండతో ఖనిజ సంపదను తరలిస్తున్నారు. అక్రమ త్రవ్వకందార్లు ప్రభుత్వ అనుమతి పొందకుండా జన సంచారం వుండే ప్రదేశాల్లోనే విచ్చలవిడిగా పేలుడు పదార్థాలను వుపయోగిస్తున్నారు. మొక్కుబడి తనిఖీలకు వచ్చే అధికారులను, అక్రమ వ్యాపారులు గూడూరు లాడ్జిలలోదింపి విందు, మందు, లంచాలతో తృప్తిపర్చి పంపుతున్నారు.



నెల్లూరు వాగుతోటలో శ్రీనివాస న్యూరో స్పెషాలిటీ హాస్పిటల్ అండ్ సరస్వతి స్కానింగ్ సెంటర్ స్వంత నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న ఎస్పీ శివధర్‌రెడ్డి ప్రక్కన డాక్టర్లు జి.శ్రీనివాసులురెడ్డి సరస్వతి వున్నారు.

కథల చీకటి ప్రపంచంలో చంద్రుడు!

అరవై అయిదు సంవత్సరాల క్రితం పాకాల ప్రాంతంలో సదానంద జన్మించడం, చిత్తూరు జిల్లా చేసుకున్న అదృష్టం. అటు విశాఖ ఇటు చిత్తూరు జిల్లాలు కథా రచయితలకు నిలయమయ్యాయి. మధురాంతకం, సభా, ఆర్.ఎస్. సుదర్శనం, ఎం.ఆర్.చంద్ర, శంకరంబాడి సుందరాచారి, మునిసుందరం, ముంగర శంకరరాజు వంటి ప్రముఖ రచయితలకు సదానంద ఏ మాత్రం తీసిపోడు.

బడి పంతులైనా పేదరికం సమస్యలన్నీ వేదాంతిలా భరించాడు. పంచాయతీ భవనంలోని పుస్తకాలు, పత్రికల ప్రోత్సాహం, మిత్రుల పొగడ్తలు అతనిలోని రచయితను ఉత్తుంగ శిఖరాలకు ఎదిగేలా చేశాయి.

రంగు రంగుల చీకటి కథా సంపుటిలో మొత్తం 16 కథల రసగుళికలున్నాయి. చివరలో 'నేనెందుకు రాశాను' వ్యాసం సదానంద నిష్కల్మష హృదయానికి అద్దం పడుతుంది. పిల్లల మనస్తత్వాలు, సమాజంలోని పేదరికపు ఛాయలు ఆయన కథా వస్తువులు.

ఈ సంపుటి 'అద్భుత దీపం'తో ప్రారంభమవుతుంది. ఇది అల్లాఉద్దీన్ అద్భుత దీపం లాంటి కథ. రంగడికి ఆ దీపం దొరికింది. ఊరినంతా మేడలు మిద్దెలు చేశాడు భూతం సహాయంతో. ఇది మోతుబరి పేర్రాజుకు నచ్చలేదు. మాయ మాటలతో రంగడి నుంచి ఆ దీపాన్ని తీసుకొని రుద్ది భూతం సహాయంతో మళ్లీ ఊరిని మామూలుగా చేసేసి ఓ విషపు నవ్వొకటి నవ్వాడు. పెత్తందారుల గుత్తాధిపత్యానికి, వారి సంకుచిత మనస్తత్వానికీ అద్దం పడుతుంది రచన. కథా కథనం బాగుంది.

సామాజికతత్వాన్ని ప్రతిబింబించే మంచి కథలు పండుగ, ఉప్పులేని కూడు, తల్లిదండ్రుల నిర్వాకం, పవిత్ర యుద్ధం వంటి మంచి కథలు పాఠకుల్ని చదివిస్తాయి. చదివిస్తూ కథల్లో కొత్తదనాన్నేదో చూపిస్తాయి. సదానంద పరిష్కారాలు చెప్పడు. మనచేత ఆలోచింపజేస్తాడు. కథా రచనలో ఇతనొక జీనియస్.

ఉపాధ్యాయుడుగా చిత్తూరు జిల్లా పాకాలలో పనిచేస్తూ, బంగారు నడచిన బాట, కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ బాలమతి, నవ్వే పెదవులు - ఏడ్చే కళ్లకు, సాహిత్య అకాడమీ అవార్డు పొందారు.

వెల్లువలో మనం, రక్తయజ్ఞం, ఓడ్రింతలు, గాడిద బ్రతుకులు, గందర గోళం, సాంబయ్య గుర్రం లాంటి పుస్తకాలు రాశారు.

సదానందతత్వం ఇప్పటి అవకాశవాదుల మనస్తత్వానికి భిన్నమైనది. తనై పరిచయాలు పెంచుకోడు. అయినా అవార్డులు వరించాయంటే అతని ప్రతిభే

పుస్తక సమీక్ష

రంగు రంగుల చీకటి కథల సంపుటి

రచయిత

కలువకొలను సదానంద

సమీక్షకుడు

పాయసం సుబ్రహ్మణ్యమహర్షి

వెల : రూ.50/-లు

కారణం. సదానంద కుమారుడు, కోడలూ కూడా రచయితలే! పండిత పుత్రుడు పండితుడే అన్నది నేటి వాదం. అందుకు ఉదాహరణ సదానంద, కె.సభా, రాజారాం పిల్లలు. మొత్తానికి సదానంద కథలు వినూత్నంగా వుంటాయి. నీతిలో, విషయ పరిజ్ఞానాన్ని అందిస్తాయి.

కథా రచనలు, రచయితలు విలువలు తెలిసిన సదానంద 'కథా ప్రపంచం'పై ఓ ఆత్మకథ వెలువరిస్తే ఆయన తరం చరిత్రలు వెలుగులోకి వస్తాయి.

సమస్యల విలవిల

5వ పేజీ కొరవ

గుర్తించాలని టెలిగ్రామ్ వచ్చింది. అయినా అధికారులు స్పందించిన దాఖలాలు లేవు. జిల్లా కలెక్టర్‌గారు పెనుబల్లి మండలంలోని పాఠశాలలను ఒక్కసారి తనిఖీ చేస్తే పరిస్థితులు ఎంత ఘోరంగా వున్నాయో అర్థం అవుతుంది. ఏదో ఒక విపత్తు జరగక ముందే అధికారులు పాఠశాలలో వున్న అసౌకర్యాలపై స్పందించాల్సిన అవసరం వుంది.

సినిమా

వీడో ప్రేమ పిచ్చోడు

పలువురు హీరోయిన్లను ప్రేమిస్తున్నానంటూ వెంట పడడం, వేధించడం మూలంగా హీరో సల్మాన్‌ఖాన్ హీరోయిన్ల ముందర మరీ పలుచనై పోయాడు. సల్మాన్‌ఖాన్‌తో కొన్నాళ్లు తిరిగి వార్తల్లో వ్యక్తి అయిన మల్లీశ్వరి ఫేం కత్రినా కైఫ్ కూడా అతన్ని ఈ మధ్య చులకనగా మాట్లాడింది. అతను కొన్నాళ్లు సంగీతా బ్రిట్‌లాని, సోనాలి బింద్రేని ప్రేమించానన్నాడు. మరికొన్నాళ్లు ఐశ్వర్యారాయ్‌ని గబ్బు పట్టించాడు. అతనో ప్రేమ పిచ్చోడు. నేనేం ప్రేమ బొమ్మను కాను.

సల్మాన్‌పై కత్రినా కసురు

మనసున్న అమ్మాయిని. ఫ్రెండ్లీగా వున్నంత మాత్రాన తేలిగ్గా మనసు పారేసుకోను. సల్మాన్‌కు, నాకు ఎటువంటి సంబంధం లేదు. నేను అతడ్ని పెళ్లి చేసుకొనే ప్రసక్తే లేదని తేల్చి చెప్పింది.

ఒక హీరో ఇద్దరు హీరోయిన్లు

బాలీవుడ్ హీరోయిన్లలో బరితెగింపు ఎక్కువయ్యింది. హీరోయిన్లు కిమ్‌శర్మ, షమితా శెట్టి హీరో ఆబ్‌తబ్ శివదాసనీ కోసం జుట్లు పట్టుకొంటున్నారు. మస్తీ చిత్రంలో కిమ్, శివ దాసని కలసి నటించారు. అఫ్‌తీజ్ చిత్రం నుంచి వీరిద్దరి మధ్య మరింత సాన్నిహిత్యం పెరిగింది. తరచూ ఈ జంట స్టార్ హోటళ్లలోని ఏకాంత ప్రదేశాల్లో చాలాసేపు కలసి కనపడుతున్నారు. ఈ వ్యవహారమై షమితా గట్టిగా మాట్లాడింది. ఇవి విని కిమ్, ఆమెను నోటికొచ్చినట్లు తిట్టడం పరిశ్రమలో అందరూ విద్దూరంగా చెప్పుకొంటున్నారు.


శ్రియ అందాల ప్రియ

తెలుగులో బిజీ హీరోయిన్ ఎవరంటే శ్రియని ముందువెనుక ఆలోచించకుండా చెప్పేయవచ్చు. గ్లామర్, యాక్షన్ పాత్రల పోషణలోనూ శ్రియ మంచి మార్కులు కొట్టేసింది. షాట్ గ్యాప్‌లో ఆమె కురచ దుస్తులతోనే కూర్చొని కనపడుతూంది. సాధారణంగా షాట్ గ్యాప్‌లో హీరోయిన్లు

ఆరబోయడంలో ఆరితేరింది

ఒంటి మీద శాలువ కప్పుకొని కనపడతారు. శ్రియ మాత్రం అందాన్ని ఆరబోస్తూ కూర్చొని వుంటుంది. ఈ విధంగా హైదరాబాద్‌లో షూటింగ్ గ్యాప్‌లో కనపడ్డ శ్రియను రోజు రోజుకీ సన్నబడుతున్నారే అంటే; నాకు తెలుసు దక్షిణాది ప్రేక్షకులు లావుగా వుంటే ఇష్టపడతారని. కానీ నేను సన్నగా

తొరవ 11వ పేజీలో



'గిరి' చిత్రంలో లీమాసేన్

బిపాస శృంగార తమాషా

మళయాళ చిత్రాలను మించిన హాట్ సీన్లు హిందీ చిత్రాల్లోనూ కనపడుతున్నాయి. హీరోయిన్లు దేవా ప్రదర్శనకు పోటీలు పడుతున్నారు. జిస్మ్ చిత్రం ద్వారా బిపాసబసు ఈ బరితెగింపు విన్యాసాలు ఆరంభించినదని హిందీ సినీ రంగ ప్రముఖులు చెబుతున్నారు. ఆమె బాటలో కిమ్ శర్మ, నేహాధూపియా, ప్రియాంక చోప్రా, మల్లికా షెరావత్‌లు నడుస్తున్నారు. ఈ ధోరణి ఇలాగే సాగితే హీరోల ఉనికికే ప్రమాదమని బాలీవుడ్ గుర్తించింది. ఒకనాడు మళయాళసీమలో షకీలా సినిమాలకు హీరోలు ఏ విధంగా కుదేలై పోయారో ఇప్పుడు హిందీ హీరోల పరిస్థితి అదే విధంగా తయారైందంటున్నారు. దీంతో బాలీవుడ్‌లో మధనం మొదలయ్యింది. ఈ చవుకబారు శృంగారానికి తెరలేపిన పాపం బిపాసబసుదే అంటున్నారు. మల్లికా షెరావత్‌ను తిట్టిపోస్తున్నారు. కాని పిల్లుల శాపాలకు వుట్లు తెగుతాయా?

పారితోషికం పెంచిన మీరా జాస్మిన్

తెలుగులో అమ్మాయి బాగుంది, గుడుంబా శంకర్ చిత్రాల్లో హీరోయిన్ మీరా జాస్మిన్ మళయాళ చిత్రం ద్వారా ఈ యేడాది ఉత్తమనటిగా జాతీయ అవార్డు పొందింది. అమ్మాయి బాగుంది, గుడుంబా శంకర్ చిత్రాలు బాగా ఆడుతుండడం, ఉత్తమనటి అవార్డుల నేపథ్యంలో మీరా జాస్మిన్ బాగా బిజీ అయ్యింది. ఆమె కాల్‌షీట్స్‌కు డిమాండ్ పెరగడంతో పారితోషికం పెంచేసింది. అమ్మాయి బాగుంది చిత్రంలో 35లక్షలు తీసుకొన్న మీరా, ప్రస్తుతం కాల్‌షీట్స్ కావాలంటున్న వారి వద్ద నుంచి 50 లక్షలు అడుగుతుందట. అయినా ఈ

తొరవ 11వ పేజీలో

భర్త అయితే బాబాయే

గర్ల్‌ఫ్రెండ్ చిత్రంలో స్వలింగ సంపర్కి పాత్రలో కపర్ధ అమృత అరోరాను ధైర్యశాలి అనాలి. ఏ విషయం గూర్చినా ఆమె కుండబద్దలు కొట్టినట్లు మాట్లాడుతుంది. సెక్స్ గూర్చి మాట్లాడుతూ సెక్స్ అంటే మోజున్న వాళ్లు దానికోసం ఎంతకైనా దిగజారి పోవడం స్వయంగా నేను చూశాను. సెక్స్ కేవలం యాదృచ్ఛికం. దానికోసం జంతువుల్లా వెంపర్లాడడం అసహ్యమంది. కొందరు ఆడవాళ్లు తమకు లేనివన్నీ కోరుకొంటే; మరికొందరు వున్న వాటితోనే సంతృప్తి చెందుతారు.

అమృత సలహా

కొందరు పెళ్లైన మగాళ్లు వివాహేతర సంబంధాలు కొనసాగించను మా దాంపత్య జీవితంలో చాలా సమస్యలున్నాయని, ప్రక్క సీట్లో పనిచేసే మహిళలను వలలో వేసుకోను ప్రయత్నిస్తారు. ఇలాంటి మగాళ్ల కోసం మహిళలు ప్రాకులాడకూడదు. ఇటువంటి వాళ్ల వలలో పడకూడదు. అమ్మాయిలకు నేనిచ్చే సలహా ఒక్కటే; ఏ మగాడికైనా ఒక్కసారి పెళ్లయితే చాలు... వాడింక అంకుల్‌తో సమానం అంతే! అని తేల్చి చెబుతుంది అరోరా.

సిసిల్ రాత్రుళ్లు మేల్కోలేదు

తెలుగులో పలు చిత్రాల్లో హీరోయిన్‌గా నటించిన మనీషా కొయిరాలా దక్షిణాఫ్రికాకు చెందిన సిసిల్‌ను ప్రేమించిన విషయం పాఠకులకు విదితమే. వీరిద్దరూ పెళ్లి చేసుకోక పోయినా కలసి కాపురం చేస్తున్నారు. మనీషాను ఎప్పుడు పెళ్లంటే; ఆ తంతుకి ఇప్పుడే అంత తొందరేమంటుంది.

తొరవ 11వ పేజీలో

'వ్యా'మోహం' సహజం

హైదరాబాద్ యువతి; మిస్ ఏషియా పసిఫిక్‌గా ఎంపికై అందర్నీ ఆకట్టుకొని బాలీవుడ్ హీరోయిన్ అయిన దియామీర్జా మహిళలు సెక్స్ గూర్చి ధైర్యంగా మాట్లాడాలంటుంది. మనుషుల్లో చాలా కోరికలుంటాయి. కాని పైకి మాత్రం వీరంతా పుంగవుల్లా ఫోజులు కొడతారు. సినిమాల్లో శృంగారం పెరిగాక ఇప్పుడు

దియా సెక్స్ సూత్రం

చాలా మంది ధైర్యంగా సెక్స్ గూర్చి మాట్లాడుతున్నారు. ఏ భార్యా తన భర్త మరో స్త్రీ వంక కన్నెత్తి చూస్తే సహించదు. అయితే నేను సహిస్తాను. చూడడం సౌందర్యారాధన వరకే పరిమితమైతే పరవాలేదు. శారీరకంగా కలిసి అది కేవలం ఆకర్షణ అని చెబితే పర్వాలేదు గానీ, రెండోసారి ఈ పనిచేస్తూ కనపడితే మాత్రం మర్డర్ చేస్తాను. అలాగే భర్త, భార్యకు

తొరవ 11వ పేజీలో

పూరీ '143' కమ్మగా ఉంది

పూరీ జగన్నాధ్ దర్శకత్వంలో రూపొందిన "143" చిత్రం ఆయన ప్రేక్షకులకు బహూకరించిన విలువైన కానుక. ఆయన దర్శకత్వం వహించటమే గాక, కథ, మాటలు, స్క్రీన్‌ప్లే వ్రాశాడు. ఈ చిత్రానికి ఆయనే నిర్మాత. ఆయన కళా జీవితంలో నిండి వున్న ఈ అన్ని పార్శ్వాలతో కథనా చాతుర్యం, వర్ణనా నైపుణ్యం, భాషా సౌకుమార్యం, శైలీ సౌందర్యం వంటి అంశాలు ప్రశంసనీయం. ఇవన్నీ సుగంధ పరిమళాలు విరజిమ్మే పుష్పాలుగా నిలిచాయి.


రచయితగా పూరీ జగన్నాధ్ కథకు సంపూర్ణ వ్యక్తిత్వం ఆవిష్కరించాడు. ఇది ఒక ప్రేమ కథ. కథ నడకలో కొత్తదనం, చిలిపిదనం, కొంత హాస్యం, ఉడుకుమోతుదనం, సస్పెన్సు విధానం ఇవన్నీ నిండుకోవడంతో చిత్రం చూడడంలో ప్రేక్షకులు నిమగ్నమవగల్గుతారు. కథనం కూడా ఆకట్టుకుంటుంది. చిత్రం విజయానికి కథనం పోకడను చుక్కానిగా

చిత్ర సమీక్ష

గ్రిద్దలూరు గోపాలరావు

తీర్చాడు దర్శకుడు. హీరో సిద్దు (సాయిరామ్ శంకర్) తల్లిదండ్రులు లేరన్న లోటును కలిగించుకోకుండా సంజన (సమీక్ష) అనే ప్రక్కింటి అమ్మాయి ప్రేమలో పడడం, ఆ ప్రేమికులు ఇల్లు వదలి లేచిపోవడం, బస్సు ఎక్కినప్పటి నుంచి వారు అనుభవించే బాధలు, వారిద్దరిని పట్టి ఇంటికి తీసుకొచ్చేందుకు సంజన అన్నలు నలుగురు వారి వెంట పడటం, ఆ సమయంలో ప్రేమికులు ఎదుర్కొన్న గడ్డు సమస్యలు, విషమ పరిస్థితులు, వీటిని ఎదుర్కొంటూ వారి ప్రేమను మరింత గట్టి పరచుకునే మనోధైర్యం, బస్సు దోపిడీకి గురికావడం, దోపిడీ దొంగలు బస్సును తగులబెట్టడం, ఆ దుర్ఘటనలో ప్రేమికులు విడిపోతారు. ఆ మంటల్లో సంజన చనిపోయిందని సిద్దూ బాధ పడటం, సిద్దూ చనిపోయాడని సంజన కుంగిపోవడం, ఇక్కడ మంచి సస్పెన్సు చోటు చేసుకొంటుంది. బస్సు ప్రమాదం నుంచి ప్రతికి బైటపడ్డ సిద్దూ, స్వప్న(ఆశాషైనీ) అనే టివి రిపో

తొరవ 11వ పేజీలో



వారఫలాలు

తేది18-9-2004 నుండి 24-9-2004 వరకు మేషంలో రాహువు; తులలో కేతువు; సింహంలో బుధుడు; కన్యలో గురువు (మౌఢ్యమి), కుజుడు, రవి; కర్కాటకంలో శుక్రుడు, శని; తుల, వృశ్చిక, ధనుస్సు, మకర రాశులలో చంద్రుడు సంచరిస్తాడు.

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1పాదం)

ఆర్థికంగా అనుకూల సమయం కాదు. ప్రణాళికలలో తీవ్ర జాప్యం వుంటుంది. మీమాటకు విలువున్న ప్పటికీ పెడార్థాలు సృష్టించగలవారు న్నారని గ్రహించడం అవసరం. వృత్తి నిర్వహణలో ఉద్యోగులకు, వ్యాపారులకు మిశ్రమ ఫలితాలుంటాయి. సుదూర వర్తమానాలకు, శుభ వర్తమానాలకు కొంత వరకు అనుకూల సమయం. సోదర, బంధు వర్గాలలో ఆస్తి విషయాలపై ఏకాభిప్రాయం సాధించలేక భేదాభిప్రాయాలు తలెత్తగలవు. ఆరోగ్య భంగం వుంటుంది.

వృషభం

(కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2పాదాలు)

వృత్తిపరంగా, ఇతర విషయాలలోను మీ మాటకు గుర్తింపు లభిస్తుంది. ఆరోగ్యపరంగా చికాకులను ఎదుర్కొనక తప్పదు. కుటుంబ సభ్యుల ఏకాభిప్రాయం కుదరక అవకాశాలను సద్వినియోగం చేసుకోవడంలో జాప్యం వుంటుంది. ప్రముఖుల సహాయ సహకారాలుంటాయి. ఇతరుల నిర్ణయాలపై ఆధారపడకుండడం మంచిది. ఉద్యోగులకు, విద్యార్థులకు ఆశించిన ఫలితాలుంటాయి. వాహన క్రయవిక్రయాలు, గృహ నిర్మాణ పనులు మందకొడిగా సాగుతాయి.

మిథునం

(మృగశిర 3,4పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదాలు)

అధిక శ్రమ, పట్టుదలతో ప్రయత్నాలు ముమ్మరం చేసినా, ప్రణాళికలలో జాప్యాన్ని నివారింపలేరు. ఆర్థికంగా తీవ్ర మానసిక అశాంతి నెలకొని వుంటుంది. నూతన పరిచయాలు లాభింపవు. వైద్య అవసరాలకు ధన వ్యయం వుంటుంది. నూతన రుణగ్రహీతలుగా మారే అవకాశాలున్నాయి. దగ్గరగా మెలగుతున్న వారే మీ ప్రణాళికలలో ఆటంకాలు ఏర్పరస్తారు. దూర ప్రయాణాలు వాయిదా వేసుకోవడం మంచిది. వాహన క్రయ విక్రయాలు, గృహ నిర్మాణ పనులలో అధిక వత్తిళ్లుంటాయి.

కర్కాటకం

(పునర్వసు 4పాదం, పుష్య, ఆశ్రేషలు)

సత్ఫలితాలకు వేచి చూడక తప్పదు. ప్రయత్నాలలో కుటుంబ సభ్యుల సహకారం అవసరమని గ్రహిస్తే లాభపడతారు. ఉద్యోగులకు ఆశించిన ఫలితాలుంటాయి. వ్యాపారులకు వృత్తి నిర్వహణలో ఆటంకాలుంటాయి. ఆడంబర ఖర్చులకు దూరంగా మెలగితే ఆర్థిక వ్యవహారాలు చక్కబడతాయి. కాంట్రాక్టు రంగంలోని వారికి, విద్యార్థులకు ఊహించని విధంగా చికాకులెదుర్కొనక తప్పదు. శుభకార్య ప్రయత్నాలు వాయిదా పడతాయి. ప్రయాణాలలో వస్తునష్టం జరిగే అవకాశాలున్నాయి.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1వపాదం)

ఆర్థికంగా రావాల్సిన పైకం సకాలంలో చేతికందక సమస్యలెదుర్కొనే పరిస్థితులుంటాయి. కుటుంబ సభ్యుల ఏకాభిప్రాయం వున్నా ముఖ్యమైన ప్రణాళికలలో జాప్యాన్ని నివారించలేరు. కోర్టు వ్యవహారాలు, స్థిరచరాస్తుల విషయాలలో మీ పట్టుదల వల్ల సమస్యలుత్పన్నమైనప్పటికీ ముందడుగు వేయగలరు. నూతన భాగస్వామిక ఒడంబడులు, చర్చలకు కొంత వరకు అనుకూల సమయం. విద్యారంగంలోని వారికి ఆశించిన ఫలితాలు నిదానం. విలాస వస్తువులు బహుమతుల రూపంలో పొందగల అవకాశాలున్నాయి.

కన్య

(ఉత్తర 2,3,4పాదాలు, హస్త, చిత్త 1,2పాదాలు)

మిత్రుల, ప్రముఖుల సహాయ సహకారాలతో సమస్యలను అధిగమించగలరు. ప్రణాళికలలో నిరంతర శ్రమ, ఓర్పు వహించిన సానుకూల ఫలితాలు పొందుతారు. ఆర్థిక విషయాలలో పట్టు సాధిస్తారు. ఇతరుల విషయాలలో కల్పించుకోవడం వల్ల మాటపడే పరిస్థితులుంటాయి. వాహన క్రయవిక్రయాలు, స్థిర చరాస్తుల విషయాలలో సత్ఫలితాలకై వేచి చూడవలసి రావచ్చు. విద్యా రంగంలోని వారికి, వ్యాపార రంగంలోని వారికి ఆశించిన ఫలితాలుంటాయి.

పంచాంగం

సెప్టెంబరు తిథులు

భాద్రపద శుద్ధ

18 శని చవితి సా4.45గం.ల వరకు
19 ఆది పంచమి మ2.45గం.ల వరకు
20 సోమ షష్టి మ12.45గం.ల వరకు
21 మంగళ సప్తమి ఉ10.30గం.ల వరకు
22 బుధ అష్టమి ఉ8.05గం.ల వరకు
విడప నవమి
23 గురు దశమి రా3.42గం.ల వరకు
24 శుక్ర ఏకాదశి రా12.55గం.ల వరకు

నేలనూతల శ్రీనివాస మూర్తి

తుల

(చిత్త 3,4పాదాలు,స్వాతి, విశాఖ1,2,3పాదాలు)

జాప్యమైన ప్రణాళికల పట్ల సంతృప్తిగా గడుపగలరు. మీ ఆలోచనలను క్రియారూపంలో పెట్టిన సత్ఫలితాలుంటాయి. ఇతరుల నిర్ణయాలపై ఆధారపడక, స్వంత నిర్ణయాలపై ఆధారపడడం వల్ల నూతన సమస్యలకు ఆజ్యం పోయని వారవుతారు. ఉద్యోగులకు, అధికారులకు సమన్వయ లోపం వుంటుంది. ఆర్థికంగా ఖర్చుశాతం ఎక్కువగా వుంటుంది. అనవసర వ్యయాన్ని గూర్చి మానసిక ఆందోళన వుంటుంది. సాహిత్య కళా రంగాలలోని వారికి సత్ఫలితాలుంటాయి.

వృశ్చికం

(విశాఖ4పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఇంతకాలం చేసిన శ్రమకు ఇప్పుడిప్పుడే సత్ఫలితాల వైపు పయనించడం వల్ల నూతనోత్సాహంతో ముందడుగు వేయగలరు. స్నేహితుల ప్రభావం వల్ల ఆర్థిక వ్యవహారాలలో నష్టపోయే అవకాశాలున్నాయని గ్రహించడం అవసరం. కుటుంబ సభ్యుల ప్రవర్తన ఆర్థికంగా కృంగదీసే పరిస్థితులున్నాయని గ్రహించి చాకచక్యంగా మెలగడం అవసరం. వాహన క్రయవిక్రయాలు, స్థిరచరాస్తుల విషయాలపై ఇప్పుడిప్పుడే ఆశించిన ఫలితాలు చూస్తారు. విద్యారంగంలోని వారికి ఆటంకాలుంటాయి. గృహనిర్మాణ రంగంలోని వారు పూర్వపు సమస్యల నుంచి విముక్తులవుతారు.

ధనస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)

ముఖ్య ప్రణాళికలలో శ్రేయోభిలాషుల సహకారంతో పురోభివృద్ధి సాధిస్తారు. ప్రణాళికలలో సత్ఫలితాలకై ఆర్థికంగా అధిక ధన వ్యయం వుంటుంది. ఇతరు జోక్యం నివారింపక పోతే ప్రణాళికలలో జాప్యం వుంటుందని గ్రహించండి. చర్చలలోను, ముఖ్య ప్రణాళికలలోను స్వంత నిర్ణయాల వల్ల వ్యతిరేకత వున్నా పట్టువీడక ముందుకు సాగితే సత్ఫలితాలు పొందుతారు. నూతన ప్రణాళికల పట్ల ఆచితూచి వ్యవహరించాలి. వాహన క్రయవిక్రయాలలో, స్థిరచరాస్తుల విషయాలలో ఆశించిన ఫలితాలు నిదానం.

మకరం

(ఉత్తరాషాఢ 2,3, 4పాదాలు, శ్రవణం, ధనిష్ఠ1,2పాదాలు)

ఆర్థిక విషయాలలో ఆశించిన ఫలితాలున్నా ఆడంబరాలకు దూరంగా మెలగితే సత్ఫలితాలను పొందుతారు. గతంలో వ్యతిరేకత ఎదుర్కొన్న అంశాలు మీకు అనుకూలంగా వస్తాయి. సుదూర వర్తమానాల పట్ల సంతృప్తిగా గడుపగలరు. వాహన క్రయవిక్రయాలలో ఆశించిన ఫలితాలుంటాయి. పిల్లల భవిష్యత్తు ప్రణాళికలకు స్వల్ప ఆటంకాలుంటాయి. వైద్య అవసరాలకు ధన వ్యయం వుంటుంది. దూర ప్రయాణాలలో వస్తు నష్టం జరుగు అవకాశాలుంటాయి.

కుంభం

(ధనిష్ఠ 3,4పాదాలు, శతభిష, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు)

విధి నిర్వహణలో వాగ్వివాదాలకు తావివ్వక మెలగితే సమస్యలు దూరమవుతాయి. ఆర్థిక వ్యవహారాలలో ఊహించని మార్పులతో పురోభివృద్ధి వైపు పయనించగలరు. కుటుంబ సభ్యులకై వైద్య అవసరాల పట్ల ఆర్థికంగా అధిక ధనవ్యయ సూచనలున్నాయి. గృహనిర్మాణ రంగంలోని వారికి, కాంట్రాక్టు రంగంలోని వారికి స్వల్ప ఆటంకాలుంటాయి. ఇతరుల వ్యవహారాలలో తలదూర్చకుండడం మంచిది. కోర్టు వ్యవహారాలు వాయిదా పడతాయి. వాహన చోదకులకు జాగ్రత్త అవసరం.

మీనం

(పూర్వాభాద్ర 4పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

కార్యాచరణ ప్రణాళికలో శ్రేయోభిలాషుల సహకారంతో పురోభివృద్ధి సాధిస్తారు. ఆర్థిక వ్యవహారాలలో సంతృప్తిగా గడుపుతారు. ఆస్తుల విషయాలలో, వ్యక్తిగత సమస్యలలో నిర్ణయాలను గోప్యంగా అమలు పరిస్తే సమస్యలు దూరమవుతాయి. విద్యారంగంలోని వారికి, ఉద్యోగులు ఇప్పుడిప్పుడే సత్ఫలితాల వైపు పయనిస్తారు. వాహన క్రయవిక్రయాలు వాయిదా పడతాయి. సాహిత్య, కళా రంగాలలోని వారికి ఊహించని విధంగా సత్ఫలితాలుంటాయి.

జనవాణి

3వ పేజీ కొరవ

వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు పోలీస్ శాఖ నుంచైనా లేదా బ్యాంకుల యాజమాన్యాలైనా ఏర్పాటు చేయాలి.

నెల్లూరు నాగరాజు

బిజెపి స్వార్థ రాజకీయాలు మానాలి

తలలు బోడులైనా... సామెత మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఉమా భారతికి సరిగ్గా సరిపోతుంది. సన్యాసినికి రాజకీయాలెందుకు? ముఖ్యమంత్రిలాంటి ఉన్నత పదవులెందుకు? వేషం కాషాయమే గాని తీరు కషాయమే ఆమెది. చారిత్రక యదార్థ సత్యాలను ప్రజలెవరూ మరువరు. లౌకిక రాజ్యస్థాపన రాజ్యాంగ ఆశయాల్లో ప్రధానంగా చోటు చేసుకొన్న మనదేశంలో మతవాద ధోరణులను రెచ్చగొట్టి సామాన్య ప్రజలకు ఏమాత్రం అవసరం లేని, ప్రజల సమస్యలు ఎంత మాత్రం పట్టించుకోని ఉద్యమాలెందుకు. నిషేధాజ్ఞలను ధిక్కరించి హుబ్లీ ఈద్గా మైదానంలో మతద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించి ఆ కుట్రను జాతీయ పతాకం అవిష్కరణ వెనుక దాచాలన్నా అవన్నీ దాగని సత్యాలేనని ప్రజలు తెలుసుకోలేనంతటి అమాయక స్థితిలో లేరు. ఇంకా పెడధోరణులను వీడని భారతీయ జనతా పార్టీ ఉమాభారతి మహాగొప్ప త్యాగశీలిగా, దేశభక్తురాలిగా సర్వసంగ పరిత్యాగినిగా బిజెపిలోనే సాటి లేని జాతీయవాదిగా నమ్మింపజేస్తున్న ప్రయత్నాలు ఆపితే బాగుంటుంది.

కావలి సి.శారద

జగన్ రాజకీయాల్లోకి వస్తే తప్పేమిటి?

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కుమారుడు జగన్మోహన్‌రెడ్డి రాజకీయాల్లోకి రావడాన్ని తెలుగుదేశం పార్టీ ఎందుకు తప్పు పడుతుందో అర్థం కావడం లేదు. దేశ, రాష్ట్ర రాజకీయాల్లో ఎందరో నేతల కుమారులు రాజకీయ రంగప్రవేశం చేశారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ఎన్టీ రామారావు అల్లుడు గాబట్టి రాజకీయాల్లో నిలదొక్కుకొన్న విషయం జగమెరిగిన సత్యం. కడప రాజకీయాల్లో జగన్మోహన్ రెడ్డి ఎప్పటి నుంచో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు. వ్యాపార పరంగా కూడా విజేతగా నిలచిన జగన్మోహన్‌రెడ్డి రాజకీయ రంగ ప్రవేశాన్ని తప్పు పట్టవలసిన అవసరమే లేదు.

గానలి [illegible]

కాంగ్రెస్‌ను విమర్శించే హక్కు లేదు

ఎన్టీ రామారావు గద్దెనెక్కినప్పుడు మద్యపాన నిషేధం మీద తొలిసంతకం చేశారు. కాని సంవత్సరం తర్వాత మద్యం దొరకని చోటంటూ లేకుండా మద్యాన్ని అమ్మించారు. తెలుగుదేశం ప్రభుత్వహయాంలో హోంమంత్రి మాధవ రెడ్డిని హత్య చేస్తే ప్రభుత్వం ఏం చేసింది? సాక్షాత్తూ ముఖ్యమంత్రి చంద్రబాబుపై నక్సలైట్లు హత్యాయత్నం చేస్తే ఏం చేశారు? బాధ్యత వహించి రాజీనామా చేయలేదే? అనంతపూర్‌లో జరుగుతున్న హత్యలకు వైఎస్ రాజశేఖరరెడ్డి ఏ విధంగా బాధ్యుడు? మూడు నెలలు నిండని కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలుగు దేశం నేతలు చేస్తున్న విమర్శలు మానుకోకుంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారు.

గంగవరం జి.రామకృష్ణప్రసాద్

50 ఏళ్ల క్రితం

3వ పేజీ కొరవ

లేదు. పాత పోలీసు ప్రభుత్వం గాదు - త్వరగానే కథ నడుస్తుంది.

ప్రార్థనకు గూడా నల్లచర్మం అడ్డా?

నెల్లూరు కాలేజీకి పతరంగా వుండే చేంబర్సు హాల్ వురఫ్ డౌనీ హాలులో నల్లచర్మంతో వుండే భారతీయ క్రైస్తవులు రేబాల లత్సయ్య ధర్మాన టౌన్‌హాల్‌లో ప్రార్థన జరుపుకుంటున్నాడు. ఇదేనా క్రైస్తవమత సమత్వం?

అనుకున్నట్లే అయింది

గవర్నమెంటు ప్లీడరుగా, ఇదివరకు ఆంధ్రసభ సంజీవి పి.వి.కృష్ణయ్య గారుండినారు. ఇప్పుడు కొత్తగా ప్రకాశం పంతులకు అనాదిగా ఆతిథ్యమిస్తుండిన శివరామయ్య పంతులు గారి అల్లుడు ధరణికోట సుబ్రహ్మణ్యం గారిని నియమించారట. ఇది చాలా రోజులుగా అనుకుంటుండినదే. కాని శ్రీమేనకూరు ఆదిశేషారెడ్డి గారు మునిసిపల్ ప్లీడరు గాబట్టి అనర్హుడు అని బి.సి.హెచ్.నారాయణమూర్తి లా సెక్రటరీ గారు సిఫార్సు చేసిందే నిజమైతే దీనికి పరిహారమేమిటి?

శ్రీసుబ్రహ్మణ్యం గారు శాంతి స్వభావులు, దేనిలోనూ అనవసర జోక్యం లేనివారు.

ఇంట గెల్చి గదా రచ్చ గెల్వవలె

బెజవాడ రామచంద్రారెడ్డి గారి పుత్రులు, బెజవాడ పాపిరెడ్డిగారు తన కుటుంబీకులు నానా హింసలు పెట్టె చెన్నూరు యినాం గ్రామ విషయంలో జోక్యం పుచ్చుకోకుండా కరివెన సత్యాగ్రహంలో ... కొందరు ప్రశ్నిస్తున్నారు?

తన కుటుంబంలో కలతలు పెట్టుకోవడం యిష్టంలేక చెన్నూరు విషయంలో జోక్యం పుచ్చుకోలేదేమో? ఇంతమాత్రం చేత కరివెన సత్యాగ్రహంలో పాల్గొనగూడదని ఎక్కడుంది? చేయనిది ఒదలిపెట్టి చేసిన త్యాగానికి అభినందిస్తాం.

-విమర్శకుడు

అగ్రికల్చరల్ శాఖలో కుంభకోణం

డిప్టీ డైరెక్టరు రంగబ్రహ్మారావు గారు, నెల్లూరు డెమానిస్టేటరు మీద రు.7500లు ఖరీదు చేసే 25 టన్నుల ధాన్యం తరుగు వుందని పోలీసు రిపోర్టు చేశాడు. ఈ వగైరాల సందర్భంలో అగ్రికల్చరల్ హెడ్ క్వార్టరు డిప్టీ డైరక్టరు విశ్వనాథరెడ్డి గారు నెల్లూరు వచ్చి విచారణ జరిపారు. నెల్లూరు డెమానిస్టేటరు ఆఫీసులో విత్తనాల తరుగు విషయం.

మోపూరు రామిరెడ్డి గారి వద్ద 25 టన్నుల విత్తనాలు కొన్నట్లు లెక్కలో వ్రాయబడియున్నది నిజం. కాని అవి తరకలుగా వున్నందున వాపసు చేశామని, డబ్బు చెల్లించలేదని, అయితే వాపసు చేసిన ధాన్యం లెక్కలో ఖర్చు వ్రాయలేదనీ డెమానిస్టేటరు వారు, మోపూరు రామిరెడ్డిగారు గూడా అదే సాక్ష్యం చెప్పారు. కాని లెక్కలో ఎందుకు ఖర్చు

సమస్యల కూత

4వ పేజీ తొరవ

రైలు పట్టాలపై చెత్తాచెదారం, మల మూత్రాలు ఎప్పటికప్పుడు నీటితో శుభ్ర పరిచే ఏర్పాటు లేకపోవడంతో ముక్కు పుటాలదిరే దుర్వాసన వస్తుంటుంది. రెస్ట్‌రూము లేకపోవడం వల్ల రాత్రివేళల్లో ప్రయాణికులు ప్లాట్‌ఫారాలపైనే నిద్రిం చాల్సి వస్తుంది. తాగునీటి కొరత స్టేష న్‌లో ప్రయాణికులను ఇబ్బంది పెడు తుంది. రాత్రి వేళల్లో స్టేషన్‌లోని కొళా యిల్లో నీరు రావడం లేదు. రైళ్ల రాక పోకలను తెలుసుకోనూ గగనకుసుమ మవుతుంది. స్టేషన్‌లోని టోల్‌ఫ్రీ నెంబర్లు ఎప్పుడూ ఎంగేజ్. ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్‌తో రైళ్ల నెంబర్లు తెలియక ఇబ్బందులు పడాలి. తగినన్ని రిజర్వేషన్ కౌంటర్లు లేకపోవడంతో రిజర్వేషన్ చేయించను ఎంత తక్కువనుకొన్నా 45 నిముషాలు పడుతుంది. నెల్లూరు రైల్వే స్టేషన్‌లో సమస్యలన్నీ కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి పనబాకలక్ష్మికి తెలుసు. వీటి పరిష్కారానికి 17తేది జిల్లాలో పర్యటిస్తున్న రైల్వేమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్‌ను బప్పించి నిధులు మంజూరు చేయించే బాధ్యత ఆమె పైనే వుంది.

ప్రభుత్వ కాలేజీల్లో పాతుక పోయిన సిబ్బంది

జిల్లాలోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కాలేజీల్లో పనిచేసే బోధన, బోధనే తర సిబ్బంది ఏళ్ల తరబడి బదలీలు లేక ఒకేచోట పాతుక పోయి పనిచేస్తుం డడం వల్ల లేనిపోని సమస్యలుత్పన్నమవు తున్నాయి. జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కాలేజీలు 21, డిగ్రీ కళాశాలలు ఎని మిది వున్నాయి. వీటిలో 500 మందికి పైగా బోధన, బోధనేతర సిబ్బంది పని చేస్తున్నారు. బోధనేతర సిబ్బంది విష యమై 1992 నుంచి 1996 వరకు యూనిట్ విధానం అమలులో వుండేది. దీని ప్రకారం కాలేజీల్లో పనిచేసే సీనియర్ అసిస్టెంట్, సూపరింటెండెంట్ హోదా కలిగిన సిబ్బంది మినహా మిగతా సిబ్బంది ఎవరైనా ఉద్యోగాల్లో చేరాక అక్కడే పదవీ విరమణ చేసేవారు. ఈ విధానాన్ని రద్దు చేయాలని ఉద్యోగ సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన చేయ డంతో జీఓ ఎంఎస్‌నెం 165 విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈ యూనిట్ విధానాన్ని రద్దు చేసింది. జీఓ విడుదల య్యాక ఒక్కసారి మాత్రమే బదలీలు జరిగాయి. తర్వాత పదోన్నతులు కల్పిం చినా బోధనేతర సిబ్బంది పనిచేస్తున్న చోటు నుంచి కదలడం లేదు. నెల్లూరు డిగ్రీ కళాశాలలో పలువురు అటెం డర్లను పదోన్నతి కల్పిస్తూ వింతవలూరు ప్రభుత్వ కాలేజీకి మార్చిస్తే ఒక్కరు కూడా వెళ్లి జాయిన్ కాలేదు. ఎయిడెడ్ పాఠశాలలు, కాలేజీలకు జీతాల బిల్లులు, ఇంక్రిమెంట్లు, జీపిఎఫ్ తదితర బిల్లులు బాధ్యతను నిర్వర్తించే డిగ్రీ కాలేజీ సిబ్బంది మామూళ్లకు అలవాటు పడి వున్నచోట నుంచి కదలడం లేదు. ఉప కార వేతనాల మంజూరులోనూ విద్యా ర్థినుల పట్ల సిబ్బంది అతిగా ప్రవర్తి స్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నా పట్టించుకొనే వారు లేరు. ఈ మధ్య బదలీల కోసం మారుమూల ప్రాంతాల్లో పనిచేసే కాలేజీల్లోని బోధనేతర సిబ్బంది 20 శాతం హెచ్‌ఆర్‌ఏ కలసి వచ్చే పట్టణ కాలేజీల్లో పోస్టింగ్ కోసం దర ఖాస్తు చేసుకొన్నా ఉన్నత విద్యాశాఖ అధికారులకు ఈ వ్యవహారమై పట్టించు కొనే తీరిక లేదు. కాలేజీల నిర్వహణలో మార్పు, మెరుగైన ఫలితాల సాధన కోసం ఉన్నత విద్యాశాఖలోని అధికారులు బదలీలకు నడుం బిగించాల్సిన అవ సరం ఎంతైనా వుంది.

ఆఫీసర్ క్లబ్బులో సభ్యులుగా చేరాలట!

నెల్లూరు టౌన్‌లోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో పని చేసే గెజిటెడ్ ఆఫీసర్లందరూ కలెక్టర్ ఆధ్వర్యంలో నడిచే ఆఫీసర్ క్లబ్‌లో చేరాలని కలెక్టర్ రాజశేఖర్ సలహా యిచ్చారు. క్లబ్బులో టేబుల్ టెన్నిస్, క్యారమ్స్, షటిల్, టెన్నికాయిట్ ఆడవచ్చు. స్విమ్మింగ్‌పూల్‌లో ఈదవచ్చు. కుటుంబ సభ్యులతో కలసి గెజిటెడ్ ఆఫీసర్లు ఈ అవకాశాలను వినియోగించు కోవచ్చట. అధికార్లు ఈ వ్యవహారంలో పూర్తి వివరాల కోసం డిఆర్వో లేదా సిఐటిను సంప్రదించమంటున్నారు.



నెల్లూరులోని సహకార వుద్యోగుల సంఘం సహకార ఉద్యమంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేత మూలపేటలోని పావని స్కూల్ విద్యార్థిని రమ్యకు బహుమతినిస్తున్న ఎమ్మెల్యే వివేకానందరెడ్డి

నైట్ బీట్

4వ పేజీ తొరవ

పద్దకు చేరింది. ఈ సమయంలోనే ఈ ఇంటి వైపుగా వెళ్తుండిన సింధూర బార్‌లో వుద్యోగి, సుందరయ్య కాలనీ వాసి సాంబశివరాజును కూడా గాయపర్చి స్నేహ కోల్పోయేలా చేసింది. వెనువెంటనే ముఠా సభ్యులు ఒక్కసారిగా గంగాధర్ ఇంట్లోకి దొరబడి వాచ్‌మెన్లు ముత్తు, శీను తలపై బలంగా కొట్టి స్నేహ కోల్పోయేలా చేశారు. కాపలా కుక్కలకు మత్తు బిస్కెట్లు వేశారు. తలుపులు బద్దలు కొట్టి మెరుపువేగంతో ఇంట్లోకి ప్రవేశించారు. శబ్దాలకు మేలుకొన్న గంగాధర్ భార్య ఉమా ఎయిర్‌గన్‌తో ప్రతిఘటించే ప్రయత్నం చేయగా ఆమె పైనా దాడి చేశారు. ఇంట్లో వుండిన ఇద్దరు పిల్లలు అనసూయమ్మ, అన్న పూర్ణమ్మలను స్వల్పంగా గాయపర్చి బం గారు, వజ్రాల ఆభరణాలు తీసుకొని ఇంటికి దూరంగా పెట్టుకొని వుండిన వాహనంలోనే పరారై పోయినట్లు పోలీ సులు భావిస్తున్నారు. స్పృహ వచ్చాక మూడు గంటల ప్రాంతంలో వారు పోలీ సులకు ఫోన్ చేశారు. ఆ తర్వాత కూడా దొంగలను పట్టుకొనే ప్రయత్నం పోలీ సులు చేయక పోవడం విమర్శకు దారి తీసింది. గతంలో హైదరాబాద్, టంగు టూరు ఫామ్‌హౌస్‌లలో దోపిడీకి పాల్పడిన వారే ఈ దోపిడీ చేసి వుండవచ్చని పోలీసులు అభిప్రాయ పడుతున్నారు. క్లూస్ టీం వేలిముద్రలు సేకరించింది. ఎస్పీ, టౌన్ డిఎస్పీ, క్రైం సీఐ సంఘటనా స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీసు గస్తీ ఈ ప్రాంతంలో వుంటే ఈ దోపిడీ జరిగేది కాదంటున్నారు.

ముగ్గురు బలి

4వ పేజీ తొరవ

ప్రమాదాలే జరిగాయి. అధికార్లు లంచా లకు అలవాటు పడి ఈ వ్యవహారాలను పట్టించుకోక పోవడం వల్ల మరణాలు ఎక్కువవుతున్నాయి. టౌన్‌లోని టపా కాయల హోల్‌సేల్ వ్యాపారులే ఈ మరణాలకు బాధ్యత వహించాలి. ఈ సంఘటనలో మృతి చెందిన ముగ్గురూ కడు బీదలైనందు వల్ల వీరి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా వుంది.

దాదాగిరి

4వ పేజీ తొరవ

ఇచ్చి రమణయ్య కొంతమేర కమీషన్ తీసుకొంటున్నాడట. ఈ ప్రాంతంలో నడవడిక సరిలేని యువతి చేత ఒక యువకునిపై బ్లాక్‌మెయిల్ కేసు పెట్టగా రాజీపేర ఎస్ఐ, రమణయ్య స్టేషన్‌లో పంచాయతీ నిర్వహించి 60 వేలు వసూలు చేశారు. దీనిలో 20వేలు ఎస్ఐ తన వాటాగా తీసుకొన్నాడు. గమ్మకాల్వ సెంటర్‌లో వ్యభిచార గృహాలు, సింగిల్ నెంబర్ ఆట నిర్వాహకుల నుంచి కూడా రమణయ్య మామూళ్లు వసూలు చేసి ఎస్ఐకిస్తున్నాడట. విజయమహల్ గేటు సెంటర్‌లో సాయంత్రం ద్విచక్ర వాహ నాల తనిఖీ పేరిట ఎస్ఐ సమక్షంలో వసూళ్లు చేసి వాటాలు పంచుకొంటు న్నారు. ఎస్ఐ చేస్తున్న అవినీతి పను లపై ఎస్పీ విచారణ చేయిస్తే విషయా లన్నీ బయట పడతాయి.

ఆకలి కేకలు

4వ పేజీ తొరవ

కుటుంబాలు పేదరికాన్ని అనుభవిస్తూనే వున్నాయి. అంటే వెలుగు లెక్కల ప్రకా రం జిల్లాలో 2.87 లక్షల కుటుంబాలు పేదరికాన్ని అనుభవిస్తున్నాయి. ఈ సర్వే ఎంత వరకు వాస్తవమన్నది ఆ దేవుడికే తెలియాలి. పేదలను కటిక దారిద్ర్యం నుంచి బయట పడేయను ఎనిమిది వేల సంఘాలు ఏర్పాటు చేశారు. వీటిలో మూడు వేలకు పైగా సంఘాలు సరిగ్గా పనిచేయటం లేదు. మిగతా ఐదు వేల సంఘాల పేరుతో కోట్లాది రూపాయలు వెచ్చించి చేసిందేమిటో, చేస్తున్నదేమిటో,



ఎయిడ్స్ వ్యాధి విస్తరణపై ఆరోగ్య విద్యాశాఖలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అనంతరాము. ఎయిడ్స్ సోదల్ అధికారి కన్నయ్య, డిప్యూటీ డిఎం& హెచ్ఓ రామలింగం ప్రభృతి వున్నారు.

పేదరికం ప్రస్తుతం ఏ స్థాయిలో వుందో అర్థం కాని గందరగోళం నెలకొని వుంది. ఈ విషయమై ఇటీవల జరిగిన జిల్లా పరిషత్ సమావేశంలో ఎమ్మెల్యేలు నిల దీశారు. కాని ఆ ప్రాజెక్టు డైరెక్టర్ నుంచి ఆశావహ సమాధానాలు లేవు. వెలుగు ప్రాజెక్టు అమలులో ఇప్పటి వరకు కొన్ని తప్పిదాలు జరిగి వుండవచ్చు. భవిష్య త్తులో మళ్లీ ఇవి పునరా వృతం కాకుండా చేయాల్సిన బాధ్యత కలెక్టర్‌పై వుంది.

వ్యామోహం

9వ పేజీ తొరవ

ఇష్టం లేకుండా ఆమెను అనుభవించా లని చూడడం రేప్ క్రిందకే వస్తుంది. ఆడది నిజంగా తిరగబడితే ఏ మగాడు ఆమె చిటికెన వేలు కూడా తాకలేడని, అలాంటప్పుడే మగాళ్లను నియంత్రించ వచ్చంటుంది. పెళ్లి కాకుండానే అరటి పండు వలచి పెట్టినట్లు మార్తా మదిలో ఎన్నెన్ని శృంగార ఆలోచనలో?

బిపాస

9వ పేజీ తొరవ

మొత్తం ఇవ్వడానికి నిర్మాతలు వెనుకాడ డం లేదు. జాస్మిన్ పైకి మాత్రం పారితో షికంతో నాకు పట్టింపు లేదు. పాత్ర నచ్చితేనే ఒప్పుకుంటానని సొరకాయలు కోస్తుంది.

శ్రియ

9వ పేజీ తొరవ

వున్నా ఇష్టపడుతూనే వున్నారు. ఏదో కొద్ది మంది కోసం నేను లావు కాను. నాకు ఇలా వుండడమే ఇష్టమంది. అదే విధంగా ఇప్పుడప్పుడే ప్రేమలో కూడా పడనని గట్టిగా చెప్పింది.

బాబాయే

9వ పేజీ తొరవ

గతంలో ప్రతి సినిమా ఫంక్షన్‌కు తన ప్రియునితో సహా వచ్చే మనీషా ఈ మధ్య నైట్ పార్టీలకు ఒంటరిగా వస్తుంది. సినిల్ ఎక్కడంటే అతను టైమింగ్స్ పాటిస్తాడు. రాత్రి వేళల్లో మేలుకోలేడు. నాకు నైట్ పార్టీలకు వస్తే గాని నిద్ర పట్టదు. సినిల్ టైమింగ్స్‌కు అలవాటు పడను ప్రయత్నిస్తా. త్వరలోనే నైట్ పార్టీలకు వచ్చే అలవాటును మానుకొం టానంటుంది మనీషా.

చిత్రసమీక్ష


9వ పేజీ తొరవ

ర్చరు ఆశ్రయం పొందడం, ఆమె, సిద్ధూకు అన్నివిధాలా సహాయంగా నిలవడం, ఆమె అతన్ని ప్రేమించటమనేది సంది గ్గంగా చూపుతారు. బస్సును తగలబెట్టిన దొంగలను పట్టి సిద్ధూ వారిని చావ బాదడం, ఇంతలో సంజన ప్రతికి వుండని, ఆమె సక్సలైట్ల చేతిలో చిక్కిందని తెలుసుకున్న సిద్ధూ అడవులకు ఆమె కోసం వెళ్తాడు. మధ్యలో నక్సలైట్లు, పోలీసుల మధ్య కాల్పులు, మరణాలు, ఈ దృశ్యాలు భయంకరంగా, ఉత్కంఠత రేకెత్తిస్తాయి. సంజనను వెతుక్కుంటూ సిద్ధూ అడవులకు పోతే, నక్సలైట్లు, సంజ నను తీసుకొచ్చి ఆమె ఇంట భద్రంగా చేర్చుతారు. తుపాకులు పట్టుక తిరిగే నక్సలైట్లు కూడా ప్రేమానురాగాలను పాటిస్తారన్న నగ్న సత్యాన్ని ఇలా నిరూ పించడం, చివరన ప్రేమికులిద్దరూ కలుసుకోవడం ఇలా కథనం బిగువుగా సాగింది. కథనంలోని ఉదాత్త భావనలకు ఉత్తమ గౌరవం లభించింది. సన్నివేశా లన్నీ హుందాగా, గంభీరంగా దర్శకుని ప్రతిభా పాటవాలకు ప్రత్యక్ష సాక్ష్యాలుగా ప్రతిబింబించాయి. ఈ అపురూప అనుభూ తిని మార్తాండ్.కె.వెంకటేష్ ఎడిటింగ్, శ్యాం.కె.నాయుడు ఫోటోగ్రఫీ పూర్తిగా పోషించాయి.

ఈ చిత్రంలో మూడు మెలోడీ, రెండు మాస్, ఒకటి పాశ్చాత్య తరహా పాటలున్నాయి. చంద్రబోస్, కందికొండ, భాస్కర భట్ల సాహిత్య స్పర్శ, చక్రి కమ్మని సంగీత స్వరాల స్పర్శ పాటలను పులకింపజేసింది. నేపథ్య సంగీతం, సన్నివేశాలతో బలంగా ముడిపడింది.

పూరీ జగన్నాధ్ తన సోదరుడు సాయిరామ్ శంకర్‌ను ఈ చిత్రంలో హీరోగా పరిచయం చేశాడు. కొత్త వాడైనా సాయిరామ్ శంకర్ అనుభవ సారం నిండిన నటుడిలా ప్రకాశించాడు. ఫైటింగులు, డ్యాన్సులు చక్కగా చేశాడు. హీరోయిన్ సమీక్ష సొగసు సోయగాలతో సరిపెట్టుకుంది. రెండవ హీరోయిన్ ఆశా షైనీ తన నటనను అందరూ చూడాలన్న ఆశను రేకెత్తించింది. సాయిరామ్ శంకర్, సమీక్షల తొలిప్రేమ చిలిపి చేష్టలు కొంత హాస్యం సృష్టించాయి. బ్రహ్మా నందం, ఆలీలు మరికొంత హాస్యం అందించారు. దర్శకుడు, కథ, కథనం, పాత్రల కదలికలు, పాత్రధారుల నటన, పతాక సన్నివేశం, ఇతర సాంకేతిక విలువల మీద పూర్తి ఆధిపత్యం సాధించి విజయం పొందాడు. ఇది పూర్తిగా దర్శ కుని చిత్రమని చెప్పాలి.

బ్రాహ్మణ వివాహ సంబంధాలకు
సంప్రదించండి
ఫోన్: 0861 - 2316351



రాజ్యసభ సభ్యులు : తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్

శ్రీ టి. సుబ్బరామిరెడ్డి గారి

జన్మదినోత్సవ శుభసందర్భంగా

సర్వ ధర్మ సమ భావన సమ్మేళనమ్



17 సెప్టెంబర్, 2004
విశాఖ కళావాణి



Felicitation to
SWAMY AGNIVESH
Recipient of **Rajiv Gandhi** National
Sadbhavana Award



శంకరాచార్య, శ్రీ శారదా పీఠాధిపతి, విశాఖ
శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి



మౌలానా అల్హాజ్-హాఫీజ్-ఖ-ఖారి
మహ్మద్ ఉస్మాన్ సాహెబ్ నక్షబంది
ఇమామ్-ఓ-నాయబ్ ఖతీబ్, మక్కా మస్జీద్





గురు సహదేవ్ సింగ్
హెడ్ గ్రంథి, గురుద్వార, విశాఖ



Most Rev
DR. GALI BALI.D.D
Bishop of Guntur

మన దేశంలో గల హిందూ, ఇస్లాం, సిక్కు, ఇశాయి మతాధిపతులు, మఠాధిపతులు,
రాజకీయ, కళారంగాలకు చెందిన అతిరథ మహారథులు పాల్గొనే
ఈ మహోన్నత కార్యక్రమానికి ఎందరో మహానుభావులు అందరూ ఆహ్వానితులే!



సభా కార్యక్రమానంతరం సనీ నేపథ్యగాయనీ
శ్రీమతి పి.సుశీల, శ్రీ శరత్‌చంద్రలచే
సాంస్కృతిక కార్యక్రమం జరుగుతుంది.

గొలుగూరి వెంకటరెడ్డి, ప్రెసిడెంట్, డా॥ ఎం.కె.రాము, కోఆప్షనర్
చేవూరు ఆంజనేయులు, జనరల్ సెక్రటరి, 'శిరోమణి' వంశీరామరాజు, కన్వీనర్.
టి.ఎస్.ఆర్. కళాపీఠం,

ముఖ్య అతిథులు

శ్రీ ప్రియరంజన్‌దాస్ మున్షీ
కేంద్ర శాసన మరియు న్యాయశాఖమంత్రి

శ్రీ పి.ఎం.సయీద్
కేంద్ర విద్యుత్ శాఖామంత్రి

డా॥ దాసరి నారాయణరావు
కేంద్ర బొగ్గు, గనుల శాఖా సహాయమంత్రి

శ్రీ సల్మాన్ ఖుర్షీద్
ఏ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి, మాజీ కేంద్రమంత్రి

శ్రీ జయరామ్ రమేష్
ఎం.పి., జాతీయ సలహామండలి సభ్యులు.

శ్రీ పి.సుధాకర్‌రెడ్డి
ఏ.ఐ.సి.సి. కార్యదర్శి

శ్రీ నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి
ఎం.పి., మాజీ ముఖ్యమంత్రి

శ్రీ జి.వెంకటస్వామి
కాంగ్రెస్‌పార్టీ లోక్‌సభ ఉపనాయకులు.

శ్రీ వి.హనుమంతరావు
ఎం.పి., మాజీ రాష్ట్ర మంత్రి

శ్రీ సంది యల్లయ్య
పార్లమెంటీ సభ్యులు.

గౌరవ అతిథులు

శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ
ఎమ్మెల్యే, విశాఖ-1.

పద్మశ్రీ డా॥ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్
మాజీ పార్లమెంట్ సభ్యులు.

శ్రీ కె.ఎ.స్వామి
మాజీ పార్లమెంట్ సభ్యులు.

శ్రీ కె.సంజీవరావు
మాజీ పార్లమెంట్ సభ్యులు.

శ్రీ ఎస్.రంగరాజు
ఎమ్మెల్యే విశాఖ-2

శ్రీ టి.గురుమూర్తి రెడ్డి
ఎమ్మెల్యే, పెందుర్తి

శ్రీ కర్రి సీతారామ్
ఎమ్మెల్యే భీమిలి.

శ్రీ ఎస్.రవిబాబు
ఎమ్మెల్యే శృంగవరపుకోట.

శ్రీ వూడి మంగవతిరావు
ఎమ్మెల్యే ఉత్తరపల్లి.

శ్రీమతి రాజన రమణి
మేయర్, వైజాగ్ మున్సిపల్ కార్పొరేషన్.

శ్రీమతి పి.సుశీల
సినీ నేపథ్యగాయని,

శ్రీమతి ఊర్వశి శారద
సినీ నటి, మాజీ పార్లమెంటీ సభ్యురాలు.

శ్రీ బాబూమోహన్
సినీ నటులు, మాజీ మంత్రి

ప్రత్యేక ఆహ్వానితులు

శ్రీ వి.వి.ఎన్.ఎం.రాజా
ఛైర్మన్, గాజువాక మున్సిపల్ కార్పొరేషన్.

శ్రీ పి.ఎల్.ఎన్.వట్నాయక్
కాంగ్రెస్‌పార్టీ ఫ్లోర్ లీడర్, ఎం.సి.వి.

శ్రీ వంజంగి కాంతమ్మ
ఛైర్‌పర్సన్ విశాఖ జిల్లా పరిషత్.

శ్రీ బొత్సా ఝాన్సీలక్ష్మీ
ఛైర్‌పర్సన్ విశాఖ జిల్లా పరిషత్

శ్రీ బాలిరెడ్డి సత్యారావు
ప్రెసిడెంట్, విశాఖ జిల్లా కాంగ్రెస్‌పార్టీ.

శ్రీ ద్రోణంరాజు శ్రీనివాస్
ప్రెసిడెంట్, విశాఖ సిటీ కాంగ్రెస్.

శ్రీ మరియాదాస్
మాజీ అధ్యక్షులు, సిటీ కాంగ్రెస్.